# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com    E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 6-12-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 112 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సీఎం కేసీఆర్ బీసీల పక్షపాతి: మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్: సీఎం కేసీఆర్ బీసీల పక్షపాతి అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యానించారు. కోకాపేటలో నిర్మించబోయే బీసీల ఆత్మగౌరవ భవనాల నిర్మాణ స్థలాలను మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. వెనుకబడిన కులాల కోసం సీఎం కేసీఆర్ ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు బీసీలను పట్టించుకోలేదని మంత్రి మీడియాకు తెలిపారు. హైదరాబాద్‌లో బీసీల్లో ఒక్కో కులానికి జనాభా ప్రకారం ఐదు నుంచి పది ఎకరాల భూమి కేటాయించారని మంత్రి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ బీసీల ఆత్మగౌరవాన్ని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు బీసీల ఆత్మగౌరవ భవనాల నిర్మాణ స్థలాలను పరిశీలించామన్నారు. గత ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, సీఎం కేసీఆర్ మాత్రం బీసీల కొరకు గురుకులాలు, ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నారనీ, ఈ సందర్భంగా మంత్రి సీఎం కేసీఆర్‌కు కృతజతలు తెలిపారు. బీసీ కులాలకు పెద్దగా సీఎం కేసీఆర్ భవన నిర్మాణాలకు స్థలాలు కేటాయించారని మంత్రి అన్నారు.

### భూ సంరక్షణకు..

# అందరం అంకితమై పనిచేద్దాం

- రైతులు ఎరువుల వాడకంపై అవగాహన పెంచుకోవాలి
- అవసరానికి మించి ఎరువులను వాడొద్దు
- ప్లాస్టిక్ నుంచి భూమాతను రక్షించేందుకు ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలి

**– విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి**

- గడ్డిపల్లిలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కషిచేస్తా
- భవిష్యత్‌లో వ్యవసాయం లాభదాయకంగా మారుతుంది
- రైతులు సేంద్రియ ఎరువులను వాడండి
- వరి పంటే కాకుండా ఇతరపంటలపైనా దృష్టిసారించాలి

**– వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి**

– ప్రపంచ భూదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రులు

సూర్యాపేట, డిసెంబర్5(ఆర్ఎన్ఎ) : భూమి కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యత అని, అందుకోసం అందరం అంకితమై పనిచేద్దామని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా గడ్డిపల్లిలోని అరవిందో కృషి వ్యవసాయ విజ్ఞాన కేంద్రం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి తో కలిసి ప్రపంచ భూ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు విజ్ఞాన కేంద్రం ఆవరణలో రైతులు ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన కిసాన్ మేళాను ప్రారంభించడంతో పాటు కోటి రూపాయల వ్యయంతో నూతనంగా



3. సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసిన ప్రపంచ మృత్తికా దినోత్సవం, రబీ కిసాన్ మేళాను ప్రారంభించిన మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు. చిత్రంలో జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

నిర్మించిన విత్తన శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సభా ప్రాంగణం వద్ద దివంగత వ్యవసాయ శాస్త్ర వేత్త గోపాల్ రెడ్డి చిత్ర పటానికి పూలువేసి నివాళులర్పించి రాబోయే కాలంలో నేల తల్లిని కాపాడుతామని రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవ శక్తిని కొనసాగించే ఉద్దేశంతోనూ ప్రపంచ నేలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. విపరీతమైన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోందని మంత్రి ఆవేదనవ్యక్తం చేశారు. అవసరానికి మించి ఎరువులు వాడటం వల్ల భూమి ని చంపుకుంటున్నామని రైతుల ను ఉద్దేశించి మంత్రి అన్నారు.. ఎక్కువ ఎరువులు వాడటం వల్ల నేల సారం కోల్పోయి దిగుబడులు తగ్గి చివరి అది ఆత్మహత్య లకు దారితీస్తుందని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం సాగర్ ఆయకట్టు ప్రాంతంలో పంట అనంతరం భూముల ను కాల్చుతున్నారన్నారని, అలా చేయడం రైతులు తమ చేతులను తావే కాలచుకోవడమే అన్నారు. అలా చేస్తే పంటకు ఉపయోగ పడే బ్యాక్టీరియా నశించి పోతుందని మంత్రి తెలిపారు. తెలంగాణలో 22 రకాల నేలలు ఉన్నాయని, నల్ల, ఎర్ర నేలల్లోనే అనేక రకాలు ఉన్నాయన్నారు. నీటి నిలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మన రాష్ట్రంలో అక్కడక్కడా చౌడు భూములు ఉన్నాయని వాటిని కూడా సాగులోకి తేగలమని అన్నారు. మన నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట ఎరువులు వాడాలని మంత్రి జగదీష్ రెడ్డి రైతులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగం నుంచి భూమాతను రక్షించే ప్రయత్నంలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని మంత్రి జగదీష్ రెడ్డి కోరారు. అనంతరం వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. గడ్డివల్లి కృషి విజ్ఞాన కేంద్రాన్ని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణా నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉన్నాయన్నారు.. సేంద్రియ ఎరువులు ఉపయోగించడం ద్వారా ఆ లోపాలను అధిగమించవచ్చన్నారు. విశ్వంలో మానవ మనుగడకు భూ గ్రహం ఒక్కటే అనువుగా ఉంటుందని భూ గృహం తప్ప మరే గ్రహం లో మానవుల మనుగడ కు అనువుగా లేదన్నారు. ఇప్పటి నుండే మన పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా మనం పెద్ద పుణ్యం చేసుకున్నవారమవుతామన్నారు. శాస్త్ర సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా ఆహారం మాత్రం తప్పనిసరిగా వ్యవసాయం చేయడం ద్వారానే వస్తుందన్నారు. భవిష్యత్ లో దేశంలో వ్యవసాయం మంచి లాభదాయకంగా ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రైతుల కోసం ఎక్కువ బ్జడెట్ ను కేటాయిస్తున్న రాష్ట్రం కేవలం ఒక్క తెలంగాణెళి అని మంత్రి అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వ్యవసాయ సంస్కరణల ను పెద్ద ఎత్తున తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులు కేవలం వరి పంట వైపు మాత్రమే దృష్టిసారించకుండా ఆయిల్ ఫామ్ వంటి ఇతర పంట ల పై దృష్టిసారించాలని కోరారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలైన సూర్యాపేట, వనపర్తి లు వాణిజ్య కేంద్రాలుగా నిలుస్తున్నాయాన్నారు. వీటి తో పాటు వ్యవసాయ ఉత్పత్తులద్వారా కొత్త గా ఏర్పడిన ప్రతీ జిల్లా ఒక వాణిజ్య కేంద్రంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో లో 216 మండలాలు ఆయిల్ ఫామ్ పంటలకు సాగు కు అనుకూలంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం జరిపించిన సర్వే లో వెల్లడి అయిందని మంత్రి అన్నారు. భవిష్యత్ లో ప్రపంచానికి ఆహార పంటలు ఎగుమతి చేయడానికి అన్ని విధాలా అనువైన ప్రాంతంగా తెలంగాణ రాష్ట్రం ఉండనుందన్నారు. భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయంలో తలమానికం తీర్చిదిద్దుతామన్నారు. భూమాతకు పచ్చని ఆభరణమైన తెలంగాణకు హరితహారంలో పాలొనడం ద్వారా తెలంగాణను ఆకుపచ్చని రాష్ట్రంగా మారుద్దామన్నారు. విచక్షణా రహితంగా ఎరువులు, పురుగుమందులను రైతులు ఇప్పటికీ వాడుతూనే ఉన్నారని ,దీనివలన నేలలో జీవ పదార్థం తగ్గిపోతుందన్నారు. భూసార పరీక్ష ఫలితాలను బట్టి ఎరువులు సమతుల్యంగా వాడాలి కానీ చాలామంది రైతులు డీఏపీతో పాటు పొటాష్ వేయటం లేదన్నారు. రసాయన ఎరువులు ఎక్కువ వాడకం వల్ల పురుగూ, తెగుళ్లు పెరుగుతున్నాయన్నారు.. కాబట్టి రైతులు సేంద్రియ వ్యవసాయం పై దృష్టి సారించి నేల తల్లి ని కాపాడాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి, విజ్ఞాన కేంద్ర అటార్నీ జనరల్ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపాగాని వెంకట్ నారాయణ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు రాజాక్, జడ్పిటిసి లు జీడీ బిక్షం ,నెమ్మాది బిక్షం, సంజీవ్ నాయక్, మామిడి అనితఅంజయ్య ,స్థానిక ప్రజాపతినిధులు, రైతులు. రైతు సమన్వయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పెరల్ హార్బర్‌లో కాల్పులు..

**– ఐఏఎఫ్ చీఫ్ భదౌరియాకు త్రుటిలో తప్పిన ముప్పు**

వాషిగ్టన్, డిసెంబర్5(ఆర్ఎన్ఎ) : అమెరికాలోని హవాయిలో ఓ ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్ ఎయిర్ మార్షల్ రాకేశ్ కుమార్ సింగ్ భదౌరియాకు త్రుటిలో తప్పించుకున్నారు. పెరల్ హార్బర్ నేవీ షిప్‌యార్డ్‌లో ఓ ఆగంతకుడు కాల్పులకు తెగబడిన సమయంలో భదౌరియా బృందం కూడా అక్కడే ఉంది. అయితే ప్రమాదం నుంచి వారంతా సురక్షితంగా బయటపడినట్లు ఐఏఎఫ్ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నేవీ బేస్‌లోకి చొరబడిన ఓ ఆగంతకుడు అక్కడి సిబ్బందిపై తుపాకీతో విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డాడు. అనంతరం తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో డిఫెన్స్ సివిలియన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ముగ్గురు గాయపడగా, వీరిలో ఇద్దరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెం దారు. నిందితుడి కూడా అమెరికా నౌకాదళానికి చెందిన నావికుడే కావడం గమనార్హం. పెరల్ హార్బర్‌లోని ఎయిర్‌బేస్‌లో ఇండో-పసిఫిక్ ప్రాంత ఎయిర్ ఫోర్స్ చీఫ్స్ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో భారత్ నుంచి చీఫ్ మార్షల్ భదౌరియా సహా వాయుసేన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాల్పులు జరిగిన సమయంలో వీరంతా అక్కడే ఉన్నారు. అయితే ప్రమాదంలో వీరికి ఎలాంటి హానీ జరగలేదని ఐఏఎఫ్ తెలిపింది. పెరల్ హార్బర్ అమెరికాలో అత్యంత లోతైన నౌకాశ్రయం. ఇది అమెరికా పసిఫిక్ నౌకాదళం ప్రధాన కార్యాలయం. ఇక్కడ 15 జలాంతర్గాములు, 10 నౌకవిధ్వంసక వాహనాలు ఉంటాయి. అంతేకాదు, 1941 డిసెంబరు 7న జపాన్ ఈ హార్బర్‌పై దాడిచేయడంతోనే రెండో ప్రపంచ యుద్ధం మొదలైంది. ఈ దాడిలో 2,300 మందిపైగా చనిపోయారు. హవాయ్ గవర్నర్ డేవిడ్ జే మాట్లాడుతూ.. ఈ ఘటనపై ఫెడరల్ ఏజెన్సీను ఉపయోగించుకోవాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారని, ఎలాంటి సాయమైనా చేస్తామరని భరోసా ఇచ్చారని అన్నారు. పెరల్ హార్బర్‌పై దాడి ఘటనకు వచ్చే శనివారంతో 78 ఏళ్ల పూర్తికానున్నాయి.

# మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డుప్రమాదం

**– ఆగిఉన్న లారీని ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు**

**– 15మంది మృతి,**

**20 మందికి తీవ్రగాయాలు**

భోపాల్, డిసెంబర్5(ఆర్ఎన్ఎ) : మధ్యప్రదేశ్‌లో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రేవా జిల్లా కేంద్రానికి సమీపంలో ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు -లారీ ఢీ కొట్టిన ఘటనలో 15 మంది మృతి చెందారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ



. మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీని ఢీకొన్నప్రైవేట్ బస్సు

ఘటన చోటుచేసుకుంది. ప్రధాన్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు గుఢ్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీను బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సులోని ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. 10 మంది ఘటనా స్థలిలోనే మృతిచెందారు. మరో ఐదురుగు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఆగిఉన్న ట్రక్కును వేగంగా వచ్చి ఢీకొట్టడంతో బస్సులో చాలా మంది ప్రయాణికులు చిక్కుకున్నారు. ప్రమాదం గురించి సమాచార మందుకున్న పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు రేవా నుంచి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంపై స్పందించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులను వైద్యం కోసం తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధరించారు. బస్సును వేగంగా నడిపిన డ్రైవర్ ఆగి ఉన్న లారీ గమనించకపోవడంతోనే ప్రమాదం చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. బస్సులో చిక్కుకున్న బాధితులను బయటకు తీయడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు. చాలా మంది లోపలే చిక్కుకు పోవడంతో క్రేన్ సాయంతో బస్సు-లారీని వేరుచేయడానికి తీవ్రంగా శ్రమించారు. కాగా మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్ ఘోరప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# సూర్యాపేటలో దారుణం

**– కూతురిపై సవతి తండ్రి అత్యాచారం**

**– పోలీస్ స్టేషన్‌లో బాలిక తల్లి ఫిర్యాదు**

**– అదుపులోకి తీసుకున్న పోలీసులు**

సూర్యాపేట, డిసెంబర్5(ఆర్ఎన్ఎ) : సూర్యాపేట జిల్లాలో కూతురిపై తండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. తండ్రి కామాంధుడిలా మారాడు. గొల్ల బజార్‌లో డబుల్ బెడ్ రూం కాలనీలో బిడ్డలా చూసుకోవాల్సిన సవితి తండ్రి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్‌కు చెందిన మహిళ పదేళ్ల క్రితం భర్త అనారోగ్యంతో చనిపోయాడు. ఆమెకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. ఈ క్రమంలో ఆమె బానోత్ శ్రీను అనే వ్యక్తితో కొంతకాలంగా సహజీవనం చేస్తోంది. తల్లితో సహజీవనం చేస్తున్న శ్రీను కూతురిలాంటి బాలికపై కన్నేశాడు. ఓరోజు తల్లి కూలి పనికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఉన్న16ఏళ్ల కూతురిపై శ్రీను అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానన్నాడు. తల్లికి చెప్పినా..ఆమెను మీ సోదరుల్ని కూడా చంపేస్తానంటు బెదిరించటంతో భయపడిన బాలిక మౌనంగా ఉండిపోయింది. దీన్ని ఆసరా చేసుకున్న సవితి తండ్రిలాంటి కామాంధుడు పదే పదే బాలికను లొంగదీసుకోవటానికి వేధిస్తున్నాడు. చెప్పినమాట వినకపోతే నిన్ను నీ కుటుంబాన్ని చంపేస్తానని బెదిరింపులకు దిగాడు. దీంతో సవితి తండ్రి వేధింపులు భరించలేనని బాలిక తల్లితో విషయం చెప్పింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయటంతో నిందితుడ్ని అదుపులోకి తీసుకుని.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నడి వీధిలోనే కాదు ఇంట్లో నాలుగు గోడల మధ్య కూడా ఆడబిడ్డలకు భద్రత లేకుండా పోతోందని అనటానికి ఇటువంటి మృగాళ్లే ఉదాహరణగా కనిపిస్తున్నారు.

## అంధుల కోసం శ్రీవారి దర్శనం

హైదరాబాద్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): తిరుమలలో వెంకన్న దర్శనం చేసుకోవాలనుకునే అంధుల కోసం శ్రీ అష్టోత్తర శత 108 చారిటబుల్ ట్రస్ట్ అవకావం కల్పిస్తోంది. వచ్చే యేడాది మే 1వ తేదీ లేదా 5వ తేదీన తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకునే భాగ్యం కల్పిస్తోంది. ఈ మేరకు తమ ట్రస్ట్ ద్వారా శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నామని ట్రస్టు చైర్మన్. డాక్టర్ వేణుకుమార్ చుక్కల తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సంప్రదించి పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎంపిక చేసుకున్న వారికి రానుపోను చార్జీలు, భోజనం, వసతి, దర్శనం అన్ని ఉచితంగా అందించి దర్శనం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు మేనేజర్ వసంతకుమార్‌ను 9666159999 సంప్రదించాలని తెలిపారు.

# మహిళల రక్షణపై సిపి సమీక్ష

**క్యాబ్ నిర్వాహకులతో భేటీ**

హైదరాబాద్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): మహిళల భద్రత, రక్షణపై గురువారం హైద్రాబాద్ నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. దిశ సంఘటన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం మహిళల భద్రత కోసం క్యాబ్ సర్వీస్ నిర్వహుకులతో సమావేశమయ్యారు. సమావేశంలో సిటీకి చెందిన 15 ప్రముఖ క్యాబ్ సర్వీస్ సంస్థలు పాల్గొన్నాయి. నగర సీపీ, ట్రాఫిక్ అడిషనల్ సీపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేవంలో.. మహిళల భద్రతకు క్యాబ్ నిర్వాహకులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. క్యాబ్‌లలో మహిళా భద్రత కోసం ఉన్న యాప్‌లను డిస్‌ప్లే చేయడంతో పాటు డయల్ 100కు కాల్స్ అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా క్యాబ్ నిర్వాహకులకు స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి రెండు, మూడు రోజులకొసారి డ్రైవర్ల ప్రవర్తనపై కస్టమర్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సీపీ అంజనీ కుమార్ సూచించారు.



మహిళలపై దాడుల నేపథ్యంలో నగరంలోని క్యాబ్ నిర్వాహకులతో సమావేశమైన నగర పోలీస్ కమిషనర్ అంజన్ కుమార్

## చరిత్రలో నేటినిజం



కం॥ ప్రాణాతులను సతత మందుచు
మనములలో నిలచినట్టి మహానటియౌ
సినిమానటి 'సావిత్రి'ని
ఘనతరముగ గాంచుచుంటి కవిరాఘుడనై!!

(డిసెంబర్ 6 సావిత్రి జయంతి)



–రాధశ్రీ

సెల్: 9494481210

# అత్యాచారా బాధితురాలిపై దాడి

**కోర్టుకు వెళ్లకుండా అడ్డుకున్న దుండగులు**

**కిరోసిన్ పోసి నిప్పంటించిన దుర్మార్గులు**

**చావుబతుకుల్లో ఆస్పత్రిలో చికిత్స**

లక్నో,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): అత్యాచార బాధితురాలిని కోర్టుకు వెళ్లకుండా అడ్డుకోవడమే గాకుండా ఆమెను తుదముట్టించేందుకు కిరోసిన్ పోసి నిప్పంటించారు. దీంతో ఆమె చావుబతుకుల మధ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. న్యాయం కోసం కోర్టుకు వెళ్తున్న ఓ అత్యాచార బాధితురాలిని అడ్డగించిన దుండగులు

ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. ఈ దారుణ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది మార్చిలో 23 ఏళ్ల మహిళపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా ఆ దృశ్యాలను చిత్రీకరించి ఆమెను బ్లాక్‌మెయిల్ చేశారు. దీంతో తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరు నిందితుల్లో ఒకరిని కోర్టులో హాజరుపర్చి జైలుకు తరలించారు. మరొకరు పరారీలోనే ఉన్నాడు. అయితే జైలుకెళ్లిన నిందితుడు ఇటీవలే బెయిల్‌పై విడుదలయ్యాడు. ఈ కేసుపై కోర్టులో విచారణ ఉండగా.. బాధితురాలు కోర్టుకు బయల్దేరింది. దీంతో బాధితురాలిని నిందితులు అడ్డుకుని ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. 70 శాతం కాలిన గాయాలతో ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. కిరోసిన్ పోసి నిప్పంటించిన కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. మరొకరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# పరోపకారార్థమిథమ్ శరీరమ్..

నేటినిజం
శుక్రవారం 6-12-2019

ఉపకారికి ప్రత్యుపకారం చేయడం మానవత్వం.. అపకారికి సైతం ఉపకారం చేయడం దైవత్వం.. పరోపకారార్థమిథమ్ శరీరమ్ అన్నది వేదభూమిలో నిత్యం ప్రతిధ్వనించే ఋషుల వాక్కు. సమాజం నీరులేక, కూడులేక, కట్టుకునేందుకు బట్టలేక బతుకుతున్నది కాదు. మనిషికి మనిషికి పరస్పర అవగాహనలేక, విశాలదృక్పథంలేక పేదరికంగా, ఒంటరిగా ఉంటున్నదనేది వాస్తవం. శరీరం అంటే ఇతరులకు ఉపకారం చేయడానికేననే ఆర్యోక్తికి భారతీయ సంస్కృతికి యుగయుగాలుగా పట్టం కడుతూనేవుంది.. నిత్యం గౌరవిస్తూనేవుంది. మనిషి సొంతలాభం కొంత మానుకుని పొరుగువాడికి సాయపడుకున్నా పర్వాలేదు.. పొరుగువానికి కీడుతలపెట్టకుండా, అనవసరమైన నిందలు వేయకుండా వుంటే అదే పదివేలు. కానీ మన దురదృష్టం ఏమిటంటే భోదించేవారే అందరూ కానీ, పాటించేవారు లేరు. తనువు అశాశ్వతం, సిరులు అస్థిరం, భోగభాగ్యాలు తాత్కాలికమన్న ఆలోచనతో తన శక్త్యానుసారం సాటివారిని సమాదరించే వితరణ శీలురూ ఎందరో వున్నారు.

మనిషికి అమ్మఒడిలాంటి ప్రకృతి కూడా పరోపకారతత్వానికి ప్రతీకే.. దాహం తీర్చే సెలయేరు, హాయిగొలిపే చల్లని గాలి, చల్లని నీడనిచ్చే చెట్టు లాంటి ప్రకృతి ప్రసాదాలన్నీ తమ ఉనికి పరులకొరకే అని చాటుకున్నవే. స్వసుఖాలకంటే సమాజ శ్రేయస్సుకే పాటు పడటం పురుషులకే కాదు మానవజాతికే అలంకారం. జాతి,కులం, మతం, విచక్షణ లేకుండా సమస్త ప్రజానీకానికి వినిపించేలా "ఓమ్ నమో నారాయణాయ" అనే మంత్రాన్ని గురువుకిచ్చిన మాటను తప్పి రామానుజులవారు వెల్లడించేరు. తిరుమంత్రం మహిమ ఇంతమందికి మోక్షాన్ని, స్వర్గలోక ప్రాప్తిని ప్రసాదిస్తున్నపుడు నేనొక్కడినీ నరకానికి పోవడంలో తప్పేముంది? ఆనందంగా వెళ్తాను అనుకున్న గొప్ప మనసు వారిది. పరుల మేలుకోసం తన ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా భావించిన మరో శక్తి శిబి చక్రవర్తి.. దధీచి మహర్షి మహాదాతలుగా చరిత్రలో కీర్తిని గడించారు. మరణానంతరం కూడా మానవదేహానికి అర్థం, పరమార్థం లోకోపకారమే నన్నది శిబి. దధీచి.. నిర్వచనం.

అలాగని నేడు అనేకమంది తమ మరణానంతరం సమాజానికి ఉపయోగపడాలనుకునే మహనీయులు లేకపోలేదు. వైద్యపరిశోధనల నిమిత్తం తమ శరీరాన్ని ఆసుపత్రులకు అప్పగించాలని ఆకాంక్షిస్తున్నవారున్నారు. తమ అనంతరం తమ కళ్లను ఇతరులకు దానం చేయాలని ఆకాంక్షించేవారు లేకపోలేదు.. ఆమేరకు బతికి వుండగానే ఆరోగ్య వాగ్దాన పత్రాలపై వారు సంతకాలు చేస్తున్నారు కూడా. అంతేకాకుండా చనిపోయిన తమ బిడ్డల అవయవాలను మరొక బిడ్డకు అందించమని చెప్తున్న తల్లితండ్రులు లేకపోలేదు. ఆయా సబంధిత బంధువులు కూడా ఆ మనసుల్ని ఎవరూ త్యజించడంలేదు ఒక మహత్కార్యంగా భావిస్తున్నారు కూడా.. శిబి, దధీచి, లాంటి మహనీయుల అంశలు నేడూ లేకపోలేదు.. కాకుంటే ఇది మానవశరీరం. ఇందులో ఇంకా కోరికలు, ఆశలు, మిగిలేవుంటాయి.. నిత్యం పెరుగుతూనేవుంటాయి.. దాంతో పాటు అంతా నాదనే మాయలో ఇంకా మిగిలివున్నారు.. తప్పదు.. ఉపకారికి ఉపకారం, అపకారికి అపకారం తలపెట్టాలనే ధోరణి ఎక్కువగా వుండటం వలన మంచితనం కనబడటంలేదు... అంతే!! ఒకవేళ మంచి తనం చూపినా వారు తప్పనిసరిగా చేతగాని వారుగా పరిగణింపబడటం కూడా మామూలుగా జరిగే ప్రక్రియే!!

## బిజెపిలో తదుపరి అధ్యక్షులు ఎవరో?

### ఎపి,తెలంగాణలపై పార్టీలో చర్చ
### జనసేన పార్టీలో విలీనంపైనా ఆసక్తి

న్యూఢిల్లీ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తదుపరి బిజెపి అధ్యక్షుడు ఎవరన్న చర్చ సాగుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో పాగా వేసేందుకు వ్యూహం పన్నుతున్న తరుణంలో అధ్యక్షుడిగా గట్టి వ్యక్తిని నిలపాలని చూస్తున్నారు. ఈ మేరకు కార్యనిర్వాహక అధ్యక్షుడు నడ్డా కసరత్తుచేస్తున్నారు. మరోవైపు జనసేనను బిజెపిలో విలీనం చేస్తారన్నప్రచారం కూడా సాగుతోంది. దీనికి ప్రాతిపదిక అన్నట్లుగా పవన్ కళ్యాణ్ తిరుపతిలో చేసిన వ్యాఖ్యలు కూడా బలాన్నిచ్చాయి. ఆయనగనక బిజెపిలోకి వస్తే తదుపరి ఎపి బిజెపి అధ్యక్షుడిగా చేసే అవకాశాలను కూడా బిజెపి పరిశీలించ వచ్చు. లేదా కేంద్ర కమిటీలోకి ఆయనను తీసుకుని ఆయన ద్వారా ఎపిలో రాజకీయాలు నడిపించే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఏపీలో బీజేపీ అధ్యక్షుడిగా కన్నా స్థానంలో మరో నేతను నియమించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాంమాధవ్ లేదా విష్ణువర్ధన్‌రెడ్డిని నియమించవచ్చని ప్రచారం జరుగుతోంది. జాతీయ అధ్యక్షుడిగా నడ్డా బాధ్యతలు స్వీకరించాక ఆఫీసు బేరర్లను నియమించే అవకాశాలున్నాయి. నడ్డా బృందంలో రాంమాధవ్, మురళీధర్‌రావు ఉంటారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే జాతీయ రాజకీయాల్లో కీలక భూమికపోషిస్తున్న రాంమాధవ్, మురళీధర్రావులను రాష్ట్రాలకు పంపకపోవచ్చన్న వాదనా ఉంది. దీంతో ఎపిలో కొత్త అధ్యక్షుడిగా ఎవరన్నది త్వరలో తేలనుంది. ఇక తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడిగా లక్ష్మణ్‌నే కొనసాగించే అవకాశాలున్నట్లు తెలిసింది. వెనుకబడిన వర్గాలకు చెందిన లక్ష్మణ్‌ను కొనసాగించడం వల్లే పార్టీకి ప్రయోజనం ఉంటుందని అగ్రనేతలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, అధ్యక్ష పదవికి జితేందర్‌రెడ్డి, డీకే అరుణ, బండి సంజయ్ తదితరుల పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాను జితేందర్‌రెడ్డి కలిసి.. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను వివరించారు.

## మేడారం జాతరకు పక్కాగా ఏర్పాట్లు

### -కలెక్టర్ పర్యవేక్షణతో చకచకా పనులు

వరంగల్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): మేడారం జాతరకు పక్కాగ ఏర్పాట్లు చేసే క్రమంలో అన్ని అంశాలపై తరచూ చర్చలు చేస్తున్నారు. మంత్రులు, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలుచేస్తూ అధికారులను పురమాయిస్తున్నారు. కోటిమందికిపైగా భక్తులు వచ్చే మేడారం మహా జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సిఎం కెసిఆర్ ఇప్పటికే ఆదేశించారు. రవాణా, వాహనాల పార్కింగ్, వైద్యం, మంచినీటి సరఫరా తదితర సమస్యలు ఎదురుకాకుండా పకడ్బందీగా పనులు చేయాలని కలెక్టర్ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. జాతర సందర్భంగా భక్తుల వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఫారెస్టు అధికారులు గతంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు.

మొక్కలకు ఎలాంటి హాని కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఒక వాహనం లోనికి వచ్చి సులువుగా బయటికి వెళ్లేలా ఎగ్జిట్ గేట్లను ఏర్పాటు చేయాలని, ఎక్కువ సంఖ్యలో వాహనాలు వచ్చినా.. మొదట ఉన్న వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొక్కలకు హాని కలుగకుండా ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. కోటిమంది భక్తులు అమ్మవార్ల దర్శనానికి వస్తారనే అంచనాలు ఉన్నాయని, వాటికి అనుగుణంగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గోదావరిఖని, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల నుంచి కాటారం మీదుగా మేడారం వచ్చే భక్తులకు కాల్వపల్లి క్రాస్‌లో ఏర్పాటు చేసే పార్కింగ్ పనులను, బయ్యక్కపేట మీదుగా మేడారం చేరుకునే భక్తుల కోసం చింతల్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. మరోవైపు మేడారం జాతరకు ప్రత్యేక బస్సులను నడపడానికి ఆర్టీసీ సమాయత్తమైంది. ఉదయం 5.45 నుంచి సాయంత్రం 4వరకు హైదరాబాద్ నుంచి బస్సులు తిప్పనున్నారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు. ఇకపోతే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్,మరోమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావులు పలుమార్లు ఇప్టికేజాతర ఏర్పాట్లపై చర్చించారు. ఫిబ్రవరిలో జరిగే మేడారం జాతరలో సకల సౌకర్యాలు కల్పించేందుకు అధికారులతో కలిసి పూర్తి ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాతరను విజయవంతం చేసేందుకు ట్రస్ట్‌బోర్డు సభ్యులు కృషి చేయాలన్నారు.

## స్వర్ణవాగుపై చెక్ డ్యామ్‌ల నిర్మాణం

### -సాగునీటి సమస్య లేకుండా చర్యలు

నిర్మల్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): సాగునీటికి కొరత రాకుండా స్వర్ణవాగుపై 11చెక్‌డ్యాం నిర్మాణాలు చేపడుతామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు మూడింటిని పూర్తి చేశామన్నారు. 15వ ఆర్థిక సంఘం, ఉపాధి నిధులు ఉపయోగించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం 30 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందన్నారు. పల్లె పచ్చని చెట్లతో కళకళ లాడాలని ఈ మేరకు అందరి సహకారం అవసరమన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామంలో తుప్పుపట్టిన, వంగిన స్తంభాలను తొలగించి కొత్తవాటిని అమర్చుతున్నట్లు తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారం 500 జనాభా కలిగి ఉన్న ప్రతీ గ్రామానికి రూ. 8లక్షల చొప్పున నిధులు మంజూరు చేయుటకు ప్రభుత్వం రూ. 350 కోట్లు విడుదల చేయనున్నదని తెలిపారు. ఎస్సారెస్పీ పునరావాస గ్రామమైన న్యూలోలం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం తప్పనిసరన్నారు. పంచాయతీ భవన నిర్మాణానికి మరిన్ని నిధులు, వీవో భవననిర్మాణానికి సైతం నిధులు అందజేస్తామని మంత్రి ప్రకటించారు.

## పాతపెన్షన్ విధానమే మేలు

### -సిపిఎస్ విధానం రద్దు చేయాల్సిందే

ఖమ్మం,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని టీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఖాళీగాఉన్న మండల విద్యాధికారులు, ఇతరత్ర పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం పీఆర్సీ ప్రకటించిన పీఆర్సీని నగదురూపంలో ఉపాధ్యాయుల ఖాతాలలో జమ చేయాలన్నారు. జివో మేరకు గిరిజన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని విడనాడి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న మాడల్ పాఠశాలల్లో గిరిజన ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలన్నారు. విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం, సామాజిక మార్పు లక్ష్యాలుగా తమసంఘం పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ ప్రధానాంశంగా తాము పాటుపడుతున్నామని అన్నారు.

# అకృత్యాల మూలాలపై పోరాటం చేయాలి

హైదరాబాద్, డిసెంబర్5(ఆర్ఎన్ఎ):దిశ హత్యాచార కేసుపై దేశవ్యాప్త ఆందోళనలు జరుగుతున్న వేళ .. ఇలాంటి ఘటనలు ఎక్కడా ఆగడం లేదు. వరుసబెట్టి అత్యాచారాలు..హత్యలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజల దృష్టికి వచ్చే కొన్ని సంఘటనల పైనే ఆందోళనలు సాగుతున్నాయి. నిజానికి ప్రతి చిన్న సంఘటనపైనా పెద్ద ఎత్తున ఆందోళన సాగాలి. ఇలాంటి ఘటనలకు సంబంధించి పూర్తి అధ్యయనం చేయాలి. దేశంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు, ఇంటర్నెట్ వినియోగం,అశ్లీల వీడియోల వల్ల యువత చెడిపోతుందనడంలో సందేహంలేదు. స్మార్ట్ ఫోన్‌లు అందుబాటులోకి వచ్చాక పోర్న్ వీడియోలు కుప్పలుతెప్పలుగా వచ్చి పడుతున్నాయి. వీటిని నిరోధించ కుంటే సమాజం మరింతగా దిగజారక తప్పదని తాజా ఘటనలను బట్టి అర్థం చేసుకోవాలి. చిన్న పిల్లల పైనా అఘాయిత్యాలకు కారణం మనిషి పశుప్రవృత్తికి అలవాటు పడుతున్నాడని గుర్తించాలి. ముందుగా దేశంలోకి కామప్రేపిత వీడియాలను, సైట్లను నిషేధించాలి. సినిమాల్లో అలాంటి సన్నివేశాలు రాకుండా కట్టడి చేయాలి. కఠిన చట్టాలకు పదను పెట్టాలి. అలాగే దేశంలో కులమతాల వారీగా వివక్ష చూపుతున్నా రన్న భావన ప్రబలకుండా చూసుకోవాలి. కులకుంపట్లకు ఆస్కారం లేకుండా నిర్ణయాలు ఉండాలి. దిశ ఘటన జరిగిన సమయంలోనే అనేక సంఘటనలు జరిగాయి. వరంగల్లో ఓ యువతిని కూడా సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారు. అలాగే ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలో నవంబర్ 25న దళిత బుడగజంగం సామాజిక వర్గానికి చెందిన మహిళపై ఎల్లాపటార్ గ్రామానికి చెందిన ముగ్గురు సాముహికంగా అత్యాచారం చేసి.. గొంతుకోసి చంపారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులను కూడా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు విచారణలోకి తేవాలి. దళిత మహిళ అన్న చిన్నచూపు లేకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేస్తున్నారు. దళిత మహిళ టేకు లక్ష్మి హత్య జరిగిన తీరును ఆయన ఎలుగెత్తి చాటుతున్నారు. శంషాబాద్‌లో జరిగిన దిశ సంఘటనను పార్లమెంట్ లో ప్రస్తావించారని, అదే లక్ష్మి ఘటనను ఎందుకు మర్చిపోయారని ప్రశ్నించారు. ఉన్నత వర్గాలకు ఒక న్యాయం.. దళితులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. దిశ నిందితులను శిక్షించే ముందు లింగాపూర్ నిందితులనూ శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల ఓట్లు కావాలిగానీ.. వారిపై హత్యాచారాలు జరిగితే మాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇలాంటి బేధభావాలకు ఆస్కారం లేకుండా హత్యాచార ఘటనలను ఒకే తీరున విచారించి దోషులకు కఠిన శిక్షలు అమలు చేయాలి. ఇకపోతే ముందు చెప్పుకున్నట్లుగా స్మార్ట్ ఫోన్లలో విపరీతంగా అసాంఘిక కార్యకలాపాలు చొప్పిస్తున్నారు. వీటిని తక్షణం అరికట్టాలి. లేకుంటే సమాజంలో విపరీత పోకడలు మరింత పెరగగలవు. నిజానికి అనేకానేక సంఘటనలకు సంబంధించి సోషల్ మీడియాలో భారీ స్థాయిలో ప్రచారం వస్తోంది. సమాజంలో జరుగు తున్న హింసాకాండ, అకృత్యాలు, హత్యలు, ఆత్మహత్యలు ప్రజల దృష్టికి, పాలకుల దృష్టికి వచ్చి కళ్లు తెరిపించడానికి ప్రయత్నిస్తున్నాయి, గతంలో ఇలాంటి అవకాశాలు లేని సందర్భాల్లో పత్రికలు ఆ బాధ్యతను నిర్వహించాయి. అయితే ఎన్నో అకృత్యాలు జరిగినా మాధ్యమాల దృష్టికి ఈ స్థాయిలో వచ్చేవి కాదు. అయితే సోషల్ మీడియా చురుకుగా వ్యవహరించడంతో సమాజంలో జరుగుతున్న అనేక అకృత్యాలు, అవకతవకలు వెల్లడవుతున్నాయి. కొంతమంది రాజకీయనేతలు, అధికారులు కలిసి నేరగాళ్లతో లాలూచీ పడడం వల్ల దేశంలో నేరాల సంఖ్య అదుపు లేకుండా పెరుగుతోంది. రాజకీయం అంటేనే దాడులు, దారుణాలు,సంపాదనలు అన్న రీతిలో సాగడం వల్ల సమాజంలో జరుగుతున్న అకృత్యాలపై వారు వేగంగా స్పందించడం లేదు. వారికి చీమకుట్టినట్లుగా కూడా ఉండడం లేదు. అందుకే

ప్రజల్లో ఉన్న ఆందోళన,ఆవేదనా పాలకుల్లో కానరావడం లేదు. దేశం యావత్తూ గళమెత్తితే తప్ప వారు తేరుకోవడం లేదు. ప్రస్తుత పాలకుల్లో సమాజస్పృహ లేకుండా పోతోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. మద్యాన్ని అమ్మడం ద్వారా వచ్చే రెవెన్యూ ఆధారంగా ప్రభుత్వాలు పరిపాలన నిర్వహించడం వల్ల నేరాలు జరుగుతున్నా పాలకులకు పట్టింపు లేకుండా పోతున్నది. దిశ హత్యాచారం కేసులో నిందితులు ఫుల్లుగా తాగడం వల్ల వారికి చేస్తున్న అకృత్యం గురించి చింత లేకుండా పోయింది. మద్యం ఆదాయం లేకుంటే మనుగడ లేనంతగా పాలకులు అలవాటు పడ్డారు. అందుకేవారు మద్యపానాన్ని విచ్చలవిడిగా ప్రోత్సహిస్తూనే ఉన్నారు. మద్యపాన ఫలితంగానే ఇటీవలి కాలంలో దేశంలో స్త్రీల మానభంగాలు,హత్యలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయి. నిర్భయ, అభయల హత్యా ఉదంతాలు ఎన్ని జరిగినా పాలకులు మత్తు వీడడం లేదు. దిశ తదితర యువతులపై అత్యాచారాలు, అభంశుభం తెలియని చిన్నారులపైనా అత్యాచారా లకు తెగించిన వారంతా మద్యం మత్తులో చేసిన అకృత్యాలుగా తేలినవే. ఇన్ని అఘాయిత్యాలు జరుగు తున్నా సమాజంలోని ఈ అకృత్యాలకు పునాది ఎక్కడ ఉందో చర్చ చేయలేకపోతున్నాం. ఇప్పుడయినా సోషల్ మీడియా, టీవీలు, పత్రికలు ఈ అకృత్యాలకు కారణాలైన మూలాలపై చర్చ చేయాలి. తక్షణం మద్యంపై, అశ్లీల వెబ్‌సైట్లపై పోరాటం చేయాలి. వాటిని సమాజం నుంచి తరిమేయాలి. అప్పుడే సమాజంలో అకృత్యాలకు కొంతయినా అడ్డుకట్ట వేసుకోగలం. అలాగే అకృత్యాలకు పాల్పడ్డ నిందితులకు తఓణ శిక్షను అమలు చేయాలి. ఇలాంటి నేరాలకు పాల్పడితే మన గతి అంతే అన్నరీతిలో చట్టాలను అమలు చేయాలి. అప్పుడే భారత సమాజంలో స్త్రీలకు రక్షణ ఉంటుంది.

# కాంగ్రెస్‌లో మళ్లీ ఆశాజనక పరిస్థితులు

### మహా పరిణామాలతో పార్టీలో నూతనోత్తేజం
### ప్రియాంకకు పూర్తి బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్?

న్యూఢిల్లీ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక పార్టీ పెద్దగా రాణించక పోవడంతో ఆయన అస్త్ర సన్యాసం చేశాక మళ్లీ కాంగ్రెస్‌లో కొంత ఆశాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. సోనియా బాధ్యతలు చేపట్టాక మహా పరిణామాలు కలసి వచ్చాయి. అలాగే ప్రియాంకకూడా చురుకుగా పనిచేస్తోంది. ఎస్పీజీ రద్దుతో ఇప్పుడు గాంధీ కుటుంబ కోసం అన్నట్లుగా పార్టీ శ్రేణులు కూడా ఆందోళన చేస్తున్నాయి. అయితే సోనియా తాత్కాలిక బాధ్యతలోనే ఉన్నారు. దీంతో తదుపరి అధ్యక్ష బాధ్యతలను ఇతరులకు అప్పగించాలన్న డిమాండ్ రావడం..దానిపై పలువురి పేర్లు కూడా వచ్చాయి. జ్యోతిరాదిత్య సింధియా, రాజేశ్ పైలట్ వంటి యువనేతల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయినా ఎందుకనో సోనియానే తాత్కాలిక అధ్యక్షురాలిగాచేసి చేతులు దులుపుకున్నారు. తాజాగా ఇప్పుడు ప్రియాంకను పూర్తిస్థాయి అధ్యక్షురాలిగా చేయాలన్న పట్టుదల పార్టీనేతల్లో కనిపిస్తోంది. మహా పరిణామాలతో దేశంలో మార్పు వస్తోందని, దానిని తమకు అనుకూలంగా మాలచుకోవాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో వారసత్వం తప్ప మరోటి ఉండదు. కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధానులు నెహ్రూ సంతతి వారే ఉంటారు. గాంధీ పేరును చివర తగిలించుకున్న వారికే పెత్తనం ఉంటుంది. సోనియాకు కూడా గాంధీ అన్న తోక ఉండడం వల్లనే ఆమె కాంగ్రెస్ అధ్యక్షురాలు కాగలిగారు. మేనకాగాంధీ ఆ కుటుంబంలోంచి వచ్చినదే అయినా ఆమెను దరిదాపుల్లో రాకుండా చేశారు. అలాగే ఆమె తనయుడు వరుణ్ గాంధీకి కూడా ఇక సమీప భవిష్యత్‌లో అవకాశం లేదు. అందుకే వారిద్దరూ ఇప్పుడు బిజెపి నీడన కొనసాగుతున్నారు. ఒక్క పివి హయాంలో మాత్రమే ఐదేళ్లు తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ ఐదేళ్లు నెహ్రూ వాసనలు లేకుండా చేశారు. అయితే ఇది తట్టుకోలేని బానిసగణం తిరిగి సోనియాను తెరపైకి తెచ్చి ఆమెను కాంగ్రెస్ అధ్యక్షురాలును చేశారు. పదేళ్లు ఆమె కనుసన్నల్లో మన్మోహన్ అవినీతి పాలనకు సాక్షిగా నిలిచారు. ఆమె తరవాత సహజంగానే రాహుల్ పార్టీ అధ్యక్షులు కాగలిగారు. అయినా ఆయన ఛరిష్మా పెద్దగా పనిచేయలేదు. సరికదా గత ఎన్నికల్లో అమేఠీ నుంచి ఓటమి పాలయ్యారు. లక్కీగా వాయనాడ్ నుంచి గెలుపొందడంతో లోక్‌సభలో అడుగు పెట్టారు. మహారాష్ట్ర పరిణామాలు, బెంగాల్ ఉప ఎన్నికల్లో బిజెపి ఓటమి, తదిర పరిణమాలు కాంగ్రెస్‌కు కలసి వస్తున్నాయి. దేశంలో మోడీ పాలన వల్ల సామాన్యులకు మేలుజరగడంలేదన్న భావనా బలపడుతోంది. ఈ దశలో ప్రియాంకకు పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించాలన్న అంతర్గత డిమాండ్ కాంగ్రెస్‌లో పెరుగుతోంది. మహారాష్ట్రపరిణామాలు కలసి రావడంతో ఇప్పుడు కాంగ్రెస్‌లో కొంత ఆశాజనక వాతావరణం కనిపిస్తోంది.

# ఉల్లిపాయల ధరలపై చర్చించని బిజెపి నేతలు

### క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పట్టించుకోని వైనం
### అదేపనిగా కాంగ్రెస్‌ను విమర్శించడం మానకోకపోతే ముప్పే

న్యూఢిల్లీ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): బిజెపి ఇప్పుడు ఉల్లిపాయల ధరల గురించి, పెరుగుతున్న నిత్యావసరాల గురించి, బ్యాంకుల నిర్వీర్యం గురించి, పేద మధ్య తరగతి ప్రజలు పడుతున్న అవస్థల గురించి మాట్లాడడం లేదు. కాంగ్రెస్‌ను నువిమర్శించడం ద్వారా తమ పాలనా లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తే ప్రజలు గమనిస్తుంటారని గుర్తించాలి. ఐదారేళ్లుగా అధికారంలో ఉన్న మోడీ ఇంకా కాంగ్రెస్‌ను విమర్శించడంపై ప్రజల్లో సానుకూల ధోరణి కానరావడం లేదు. ఇటీవలి కాలంలో ప్రధాని మోడీ తరచూ నెహ్రూను, ఇందిరను విమర్శిచడం ద్వారా తన స్థాయిని తగ్గించుకుంటున్నారు. బిజెపిలో మోడీ వచ్చాక దేశ భవిష్యత్ బాగుంటుందని అంతా భావించారు. కాంగ్రెస్‌లో నిరంకుశం గురించి మాట్లాడుతున్న ఈ మిత్రద్వయం బిజెపిలో అలాంటి వ్యవస్థనే పెంచి పోషిస్తూ బిజెపికి ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీసారాని గుర్తించడం లేదు. కాంగ్రెస్ ఎలాంటి సంస్కృతిలోకి మారుతున్నదో, పార్టీ భవిష్యత్ ఎలా ఉండబోతున్నదో అర్థం చేసుకోవచ్చు. అయితే బిజెపిలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో..దేశంలో తన పాలన గురించి కిందిస్థాయిలో ప్రజలు ఏమనుకుంటున్నారో మోడీ ఆత్మపరిశీలనచేసుకోవడం లేదు. ఇన్నేళ్లయినా, అధికారంలో ఉన్నది తామే అన్న ధ్యాస మరచి మోడీద్వయం ఇంకా కాంగ్రెస్‌ను విమర్శించడం వల్ల లాభంలేదు. కుటుంబ వారసత్వం కాంగ్రెస్‌లో షరా మామూలు. ఒకవేళ కాంగ్రెస్ బలహీనపడితే బిజెపికే మేలు. అలాకాని పక్షంలో భయపడాలి. ఇప్పుడు బిజెపి భయపడు తుందంటే కాంగ్రెస్ బలపడుతుందని గ్రహించాలి.కాంగ్రెస్, బీజేపీల మధ్య ఈ సమీకరణం తగినంత స్పష్టంగానే ఉంది. పదేళ్ల యూపిఎ పాలనలో కుంభకోణాలపై గట్టి విచారణ జరగడం లేదు. అడపాదడపా కేసులు పెట్టి బెదిరించడం తప్ప, ఎన్నికలకు ముందు మోడీ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పెద్దగా ప్రజల జీవితాల్లో మార్పులు గోచరించడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చాక గుండెపై చేయివేసుకుని నిబ్బరంగా జీవితం గడుపుతున్నామని ఎవరూ చెప్పడం లేదు. గతంలో కన్నా అధ్వాన్నంగా తమ జీవితాలు దుర్భరంగా తయారయ్యాయని మాత్రమే అందరూ అంటున్నారు. మార్పును కోరుకున్న ప్రజలకు మోడీ ఆశాజ్యోతిగా కనిపించినా ఆయన కర్రుకాల్చి వాతపెడుతున్నారని కుములుతున్నారు. ఇవన్నీ ప్రజల నుంచి వస్తున్న ప్రత్యక్ష అనుభవాలు. నోట్ల రద్దు, జిఎస్టీ ఈకారణంగా ప్రజలు ఎంతగా ఇబ్బందులు పడుతున్నరో ప్రధాని చెవికి ఎక్కడం లేదు. పార్టీలో, ప్రభుత్వంలో అంతర్గత ప్రజాస్వామ్యానికి పాతరేసిన మోడీ ద్వయం ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఎంత ఎక్కువా మాట్లాడితే అంతగా వారికి మేలు చేస్తుందని గుర్తించాలి. ఇదే క్రమంలో పాలనాపరంగా సంస్కరణలపై మోడీ సమిక్ష చేసుకోవాలి. తనపై ప్రజలు పెట్టుకున్న భ్రమలు తొలగిపోతున్నాయని మోడీ గ్రహించాలి. ఉల్లిపాయలు వంద రూపాయలకు కిలో కొటంటున్న ప్రజలు పాలకుల సంస్కరణల ఫలితం అని భావిస్తే ప్రమాదం ఉందని గుర్తించాలి. సంస్కరణలు అంటూ సొంత డబ్బా కొట్టుకోవడం మాని ప్రజలు ఏమనుకుంటున్నారో దానిపై దృష్టి పెడితే మంచిది. ఆర్థికమాంద్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారు. ఇలాంటి క్షేత్రస్థాయి పరిణామాలపై పాలకులు దృష్టి పెట్టాలి.

## స్వచ్ఛ పనుల్లో అలసత్వం తగదు: కలెక్టర్

కామారెడ్డి,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని, స్పెషల్ ఆఫీసర్లు తమకు కేటాయించిన మండలాల్లో ఓడీఎఫ్ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. గ్రామాల్లో తప్పనిసరిగా మరుగుదొ డ్లు నిర్మించుకోవాలని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో ఉండి పనులు పరిశీలించాలన్నారు. నిధుల సమస్య లేనందున ఆన్‌లైన్ నమోదు వంటి పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఉదయమే 6 గంటలకు స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలకు చేరుకొని ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులను వెంటనే పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని సంక్షేమ శాఖల అధికారులు తమ పరిధిల్లోని హాస్టల్లకు నీటి వసతి కోసం మిషన్ భగీరథ కనెక్షన్‌లకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత కోసం రిక్షాలను వినియోగించాలని తెలిపారు. ఇప్పటికే చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. తమకు కేటాయించిన లక్ష్యాన్ని ఆర్డీవోలు, తహసీల్దార్‌లు, మండల అభివృద్ధి అధికారులు సత్వరం పూర్తి చేసేలా చూడాలని అన్నారు. ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీల సమన్వయంతో ఓడీఎఫ్ పనుల్లో వేగం పెంచాలని తెలిపారు.

## ప్రజల ఆకాంక్షలపై దృష్టి సారించాలి

### -నిరుద్యోగ యువతను విశ్వాసంలోకి తీసుకోవాలి

హైదరాబాద్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఉద్యోగాల భర్తీ ఇప్పటికీ నెరవేరని ఆశగానే ఉంది. తాజాగా ఆర్టీసీలో సమ్మెకాలంలో ఉద్యోగాలు చేసిన తాత్కాలిక ఉద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారు. తమకు ఆర్టీసీలోనే ఉద్యోగాలు చూపాలని కోరుతున్నారు. ఇకపోతే వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉంది. నిరుద్యోగులు మరోమారు గళం వినిపించిన వేళ వారి ఆకాంక్షలు తీర్చేదిగా ప్రభుత్వచర్యలు ఉండాలి. విమర్శలు చేయకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలుగా గుర్తించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. తాజాగా నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ఉద్యమ నినాదాన్ని ప్రభుత్వం పక్కదారి పట్టించకుండా జాగ్రత్తలు తీసుకుని, విమర్శకులను వ్యతిరేకులులగా భావించకుండా ముందకు సాగాలి. సిఎం కెసిఆర్‌కు వాస్తవ పరిస్తితులు వివరించడం ద్వారా యావత్ తెలంగాణ సమాజం గమనిస్తుందని తెలియచేయాలి. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలలో గల ఖాళీలపై ప్రభుత్వం దగ్గర పూర్తిస్థాయి సమాచారం ఉన్నప్పటికీ, ఉద్యోగాలను కేవలం జీతాల కోణంలో చూస్తూ భారంగా భావించరాదు. అనుత్పాదకరంగాలకు నిధులను తగ్గించుకోవాలి. అనవసర కేటాయింపులను తగ్గించాలి. దర్గాలకు, మొహమాటాలకు చెల్లింపులు చేయకుండా ఉంటే తెలంగాణసమాజం కెసిఆర్ వెంటనే నడుస్తుందని గుర్తించాలి. ప్రజలే అతిపెద్ద ప్రచారకర్తలు. నిజంగానే ప్రభుత్వానికి బంగారు తెలంగాణ ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే పరిపాలనా రంగం సక్రమంగా పనిచేసే విధంగా చూడాలి. దానికోసం ప్రతి శాఖకు సంబంధించిన నియమకాలు నిష్పక్షపాతంగా జరిపి, ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించుకోవాలి. అంతేగానీ ప్రతీదాన్ని రాజకీయకోణంలో చూడడం వల్ల ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిపోతుంది. అంతేగాకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ప్రతిపక్ష పార్టీలకు ఒక బలమైన కారణం దొరుకుతుంది. అయినప్పటికీ ప్రభుత్వంపై తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నమ్మకం ఉంది. కెసిఆర్ విషయంలో ఇంకా విశ్వాసంతో ఉన్నారు. తమకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలంగాణ సమాజంలో భరోసా ఉంది. కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, కొత్త విధానాలు, బాలారిష్టాలు తొలిగి మంచిరోజులు వస్తాయన్న ఆశతో ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే పూర్తి స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. అలాగే అనవసర ఖర్చులు తగ్గించుకుని యువతకు మేలుచేసేలా నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడు కెసిఆర్‌కు ఎదురుండదు. కాంగ్రెస్, బిజెపి చేస్తున్న విమర్శలు పట్టించుకోకుండా తెలంగాణ సమాజం గురించి ఆలోచన చేయాలి.

## కూరగాయల రైతులకు ప్రోత్సాహం

### -మార్కెట్లు విస్తరించే అవకాశాల కోసం ఎదురుచూపు

కరీంనగర్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మినీ కూరగాయల మార్కెట్లు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. చుట్టుపక్కల గ్రామాల రైతులు పండించే కూరగాయాలను నేరుగా కరీంనగర్ పట్టణానికి తెచ్చుకుని అమ్ముకునేలా చేస్తేరైతులుకు మేలు కలుగుతుంది. అలాగే కూరగాయల ధరలు పెరగకుండా నిరంతరంగా వారు పంటలు పండిస్తే అటు రైతులకు, ఇటు వినియోగదారులకు మేలు చేకూరుతుంది. కూరగాయలు కొనేందుకు ఐదారు కిలోమీటర్ల దూరం నుంచి ప్రజలు రావాల్సి వస్తుందనే ఉద్దేశంతో కొత్త మార్కెట్ల కోసం గత పాలకవర్గ సభ్యులు పలుమార్లు తీర్మానాలు చేసి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినా ఆ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు. దీంతో తాము తెచ్చే కూరగాయలు అమ్ముకోవడానికి మార్కెట్ లేక రైతులు వీధుల్లో అమ్ముకుంటు న్నారు. దీంతో వారికి గిట్టుబాటు కావడం లేదు. అయితే ప్రజా అవసరాలకు తగ్గట్లు మార్కెట్లు ఉండాలనే ప్రభుత్వ ప్రతిపాదనలు ఆచరణలోకిరావడం లేదు. నగరంలోని మూడు మార్కెట్ల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మరో రెండు కూడా అధికారులు ప్రతిపాదనలు చేస్తుండటంతో నిధుల సమస్య ముందుకు వచ్చింది. నిధులను శ్మశానవాటికలు, మార్కెట్ల అభివృద్ధి, మాంసాహార మార్కెట్లు, ఖాళీ స్థలాలకు ప్రహారీలు, కబేళాలు, కూడళ్ల అభివృద్ధికి కేటాయించడంతో ఆ నిధులు సరిపోయే పరిస్థితి లేదు. కొత్తగా మార్కెట్లు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల సంఖ్య తగ్గి ప్రధాన కూరగాయల మార్కెట్‌కు భారీగా రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది. కాలనీల మధ్య చిన్న మార్కెట్లు ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తున్నా.. నిధుల కొరత.. అరకొర కేటాయింపుల కారణంగా అడుగు ముందుకు పడటం లేదు.. ప్రభుత్వం సైతం మార్కెట్లు విస్తరించాలని, కొత్తగా ఏర్పాటు చేసేందుకు పురపాలికలు ముందుకు రావాలని పేర్కొన్నా.. ఆ దిశలో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రధాన కూరగాయల మార్కెట్లు నాలుగు ఉండగా అందులో రెండు రైతు బజార్లే.. మరో రెండింటిలో ప్రధాన కూరగాయల మార్కెట్, రాంనగర్ కూరగాయల మార్కెట్ ఉన్నాయి. పాతబజారులో రోడ్డుపై కూరగాయలు అమ్ముతుండగా, ముకరంపుర ప్రాంతంలో రోడ్డుపైనే విక్రయాలు జరుపుతున్నారు.

## విత్తన సాగుపై దృష్టి సారించాలి

### రైతులకు అన్నిరకాల ప్రోత్సాహకాలు: మంత్రి

నిజామాబాద్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): విత్తన ఉత్పత్తి చేసే రైతులు అధిక లాభాలను ఆర్జించేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరముందని మంత్రి ప్రశాంత రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని విత్తన కేంద్రంగా మార్చు కోవడానికి సీఎం కేసీఆర్ పలు చర్యలు తీసుకొంటున్నారని, అందుచేత రైతులు లాభాలు ఆర్జించేందుకు ప్రోత్సాహం అందించాలని విత్తన కంపెనీలకు సూచించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు యాంత్రికసాగుపై దృష్టి సారించి అధిక లాభాలు వచ్చేలా కొత్త పద్ధతులు రూపొందించాలని పిలుపునిచ్చారు. అమెరికా వంటి దేశాల్లో యాంత్రికసాగు చేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధిస్తున్నారని, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ విద్యార్థులు యాంత్రిక సాగుపై దృష్టిసారించి అధిక లాభాలు వచ్చే కొత్త పద్ధతులు రూపొందించాలని పిలుపునిచ్చారు. 50 వేల హెక్టార్ల పాలీహౌస్ సాగులక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని విత్తన కేంద్రంగా మార్చాలన్న లక్ష్యంతో సీఎం కెసిఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. విత్తన ఉత్పత్తి విషయంలో తెలంగాణ జిల్లాలు అగ్రస్థానంలో నిలబడి ఎక్కువ మంది రైతులు విత్తన ఉత్పత్తిలో ఉంటారని అన్నారు. కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం విత్తన ఉత్పత్తికి రైతులతో ఒప్పందాలకు కంపెనీల ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్నకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. మరికొంత విస్తీర్ణంలోనూ పంటలు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించకపోవడం తోనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. దేశంలో తొలిసారిగా పాలీహౌస్ సాగును హర్యానాలో ప్రారంభించారని, ఏడాదికి 150 ఎకరాల్లో సాగు చేస్తే.. తెలంగాణలో రెండేండ్లలో వేయిఎకరాల్లో సాగైందని మంత్రి తెలిపారు. మెదక్,నిజామాబాద్ జిల్లాల్లో పాలీహౌస్ సాగుచేస్తూ బాగా సంపాదిస్తున్నారని చెప్పారు. మరోవైపు వ్యవసాయ విద్యుత్ ఉచిత కనెక్షన్లు పెండింగ్ లేకుండా చూస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందుకు కార్యాచరణ చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలోనే రైతులకు న్యాయం జరుగుతోందని మంత్రి అన్నారు.

# తరుగు పేరుతో తప్పని రైతు దోపిడీ

## వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదు

నల్లగొండ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): అన్నదాత ఆరుగాలం కష్టించి పండించిన పంటను వ్యాపారులు కిలో తరుగుతో దోచేస్తున్నారు. ఈ పరిస్థితిలో మార్పు తేవాలని ఏటా సీజన్‌లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇస్తున్నా మార్పు రావడంలేదు. తమను ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఏటా రెండు సీజన్‌లలో రైతులు సుమారు కోట్ల మేర దోపిడీకి గురువుతున్నారు.

తరుగుపేరుతో రైతులను దోచేస్తున్నారు. ఇలా ఒక్కో రైతు సగటున ఎకరానికి రూ.750 నుంచి రూ.850 వరకు నష్టపోతున్నాడు. ప్రధాన పట్టణాలలో మిల్లులు ఉన్న చోట తరుగు విధానం లేదు. కేవలం కిలో తరుగుతోనే కాంటాలు జరుగుతున్నాయి. లైసెన్సు లేకుండా గ్రామాల్లో వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో రెండుమూడు సార్లు తహసీల్దారు కార్యాలయానికి పిలిపించి కిలో తరుగుతోనే కాంటాలు వేసుకోవాలని సూచించినా తమను ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అన్నదాతకు న్యాయం జరగడంలేదు. ల్గ÷తులు పండించిన పంటను బస్తాలలో బస్తాకు 70 కిలోలు వంతున తూకం వేస్తారు. సంచితో కాంటా వేస్తే.. బస్తా బరువు కింద అదనంగా కిలో అంటే 71 కిలోలు తూకం వేయాలి. వ్యాపారులు అదనంగా రెండు కిలోలు అంటే 72 కిలోలు వేసుకుంటున్నారు. గతంలో కళ్లాలు చేసేటపుడు పట్టలు లేక నేలపై నూర్పిడి చేసేవారు. అపుడు కళ్లాలలో మట్టి, ఎగపోత సమయంలో గాలికి వెళ్లని చెత్త ఎక్కువగా ఉంటుందని కిలో అదనంగా తూకం వేసుకునే వారు. ఇపుడు అలాంటి పరిస్థితి లేదు. వరికోత యంత్రాలతో పనులు చేస్తున్నందున మట్టి, చెత్తా లేకుండా శుభ్రంగా వస్తున్నాయి. తరుగు తీయాల్సిన అవసరం లేదు. వ్యాపారులు పాత పద్ధతిలోనే తరుగు తీసుకుంటున్నారు. కిలో తరుగు వల్ల ఎకరానికి బస్తా తేడా వస్తుంది. ఎరువు కట్ట ఖరీదు నష్టపోతున్నామని అన్నారు. ఇక్కడి వ్యాపారులు రెండు కిలోలు తూకం అదనంగా వేసుకుని మిర్యాలగూడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, కోదాడ వంటి పట్టణాలలో కిలో తరుగుతోనే అమ్ముతున్నారు. పట్టుపడినా కేసులు లేకుండా పైరవీలు చేసుకుని వ్యాపార దందా సాగిస్తున్నారు. ఈ దోపిడీ అరికట్టాలని మార్కెటింగ్ అధికారులు అంటున్నా అమలు కావడం లేదు.

# దళిత మహిళంటే అంత చులకనా?

## అత్యాచారం చేసి హత్య చేసినా పట్టించుకోరా

## మండిపడ్డ మందకృష్ణ మాదిగ

ఆసిఫాబాద్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలో నవంబర్ 25న దళిత బుడగజంగం సామాజిక వర్గానికి చెందిన మహిళపై ఎల్లాపటార్ గ్రామానికి చెందిన ముగ్గురు సామూహికంగా అత్యాచారం చేసి.. గొంతుకోసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. దళిత మహిళ టేకు లక్ష్మి హత్య జరిగిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ మేరకు బుధవారం విద్యార్థులకు కలసి ఆందోళనకు దిగారు. కేవలం దళిత మహిళ అయినందున దీనిపై ఎలాంటి స్పందనా రావడం లేదన్నారు. దళితులపై హత్‌ఆచారాలు జరిగితే పట్టించుకోరా అని అన్నారు.శంషాబాద్‌లో జరిగిన దిశ సంఘటనను పార్లమెంట్‌లో ప్రస్తావించారని, అదే లక్ష్మి ఘటనను ఎందుకు మర్చిపోయారని ప్రశ్నించారు. ఉన్నత వర్గాలకు ఒక న్యాయం.. దళితులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. దిశ నిందితులను శిక్షించే ముందు లింగాపూర్ నిందితులనూ శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల ఓట్లు కావాలిగానీ.. వారిపై హత్యాచారాలు జరిగితే మాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు.

# యాదాద్రి మూలవిరాట్‌ను ఎలా ముట్టుకుంటారు?

## స్వయంభువు విగ్రహాన్ని చెక్కుతారా: మండిపడ్డ బీజెపి

హైదరాబాద్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ఆలయ స్తంభాలపై కారు, కేసీఆర్ చిత్రాలు చెక్కినప్పుడు వ్యతిరేకించా మని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పారు. యాదాద్రిలో పవిత్రమైన మూల విరాట్‌ను తాకారు అంటే పెద్ద పాపిష్టులు అని అన్నారు. స్వయంభు విగ్రహం జోలికి పోవడం పెద్ద తప్పన్నారు. ఈ విషయంలో సీఎం కేసీఆర్ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. మీ ఇష్టానుసారం వ్యవహరిస్తామంటే కుదరదని రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో లక్ష్మీనరసింహస్వామి సాధారణంగా ఉండేది..అర్చకులు బయటికి వచ్చి వాస్తవాలు చెప్పాలన్నారు. దేవాలయాలపై రాజకీయ చిత్రాలు ఎందుకని బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి ప్రశ్నించారు. మూల విరాట్ దగ్గరికి ప్రధాన అర్చకులు తప్ప ఎవరూ వెళ్లకూడదని, యాదాద్రిలో విగ్రహం స్వయంభుగా వెలసిందని తెలిపారు. అలాంటి యాదాద్రిలో మూలవిరాట్ రూపాన్ని మార్చడం దారుణమని అన్నారు. యాదాద్రిలో ఇలాంటి ఘటనలతో భక్తులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. మూల విరాట్‌ను ముట్టుకోవడం మహా అపచారమని, సినీ ఆర్ట్ డైరెక్టర్‌తో పనులు చేయించడం సరికాదని తోచిపుచ్చారు. ఆర్ట్ డైరెక్టర్‌కు ఆగమ శాస్త్రాలు తెలుసా? అని ప్రేమేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆలయ పునఃనిర్మాణం పేరిట కేసీఆర్ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. స్వయంభువుగా వెలసిన స్వామివారి శాంత రూపాన్ని ఉగ్రరూపంగా చెక్కడం ఆగశాస్త్ర వ్యతిరేకమని చెప్పారు. అసలు మూలవిరాట్టును ముట్టుకోవచ్చా? విగ్రహాలను మార్చే అధికారం సీఎంకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. సింధూరం తొలగించినంత మాత్రానా ఆకారం మారుతుందని చెప్పడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యలు అరిష్టమని అన్నారు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

# యాదాద్రిలో అపచారాలు జరుగుతున్నాయ్ మూలవిరాట్‌ను ఉలితో చెక్కుతారా?

- హైందవానికి ముప్పుగా పరిణమించిన కెసిఆర్
- కేసీఆర్ మరో గజినిలా తయారయ్యారు

**-తీవ్రంగా మండిపడ్డ బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్**

హైదరాబాద్,డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): యాదాద్రిలో అపచారాలు జరుగుతున్నాయని బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి .. కాషాయం ధరించి పూజలు, పునస్కారాలు చేస్తే హిందువు అయిపోరని చెప్పారు. హైందవ ధర్మానికి ముఖ్యమంత్రి ముప్పుగా మారారని వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాక్షాత్తు ముఖ్యమంత్రే ఆయన శిల్పాలు చెక్కించుకున్నారని గుర్తుచేశారు. స్వామి కంటే ముందు ఆయన్నే భక్తులు దర్శించుకునేందుకు సీఎం కుట్ర చేసినట్లు వెల్లడించారు. మూల విరాట్‌ను ఉలితో చెక్కడం మహాపాపంగా అభివర్ణించారు. తెలంగాణ కొంగు బంగారం.. యాదాద్రిని ఏం చేయాలనుకుంటున్నారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్.. యాదాద్రి ఆలయాన్ని అడ్డంపెట్టుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్.. మరో గజినిలా తయారయ్యారు.. 2 వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఆలయ ప్రతిష్టను సీఎం దిగజారుస్తున్నారని మండిపడ్డారు. సినిమా ఆర్ట్ డైరెక్టర్‌ను పెట్టుకుని ఇష్టం వచ్చినట్లు శిల్పాలు చెక్కించడం మంచి పద్ధతి కాదన్నారు. అలాగే పత్రికల మీద ఆంక్షలు సరైంది కాదని హితవు పలికారు. కేంద్రం ఇచ్చే నిధుల మీదనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి నడుస్తోందన్నారు. కేటీఆర్ మాటలు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉన్నాయన్నారు. కేటీఆర్‌కు సవాల్ చేస్తున్నా... కేంద్ర నిధులపై బహిరంగ చర్చకు రావాలని లక్ష్మణ్ సవాల్ విసిరారు.అలాగే పత్రికల మీద ఆంక్షలు సరైంది కాదని హితవు పలికారు. కేంద్రం ఇచ్చే నిధుల మీదనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి నడుస్తోందన్నారు.

# ఈతరం విద్యార్థుల మేధస్సు అమోఘం

## జిల్లాస్థాయి వైజ్ఞానిక సదస్సులో మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): ఈ తరం విద్యార్థులు చాలా తెలివైనవారనీ, వారి మేధస్సు మనతరం కంటే చాలా రెట్లు ఎక్కువగా పని చేస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కొనియాడారు. వారిలో అద్భుతమైన మేధాశక్తి ఉందన్నారు. కొండపాక వేద ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు.. విద్యార్థులు చేసిన ప్రయోగాలను దగ్గరుండి పరిశీలించారు. వారు చేసిన ప్రయోగాల లక్ష్యాలను ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెప్పిన సమాధానాలకు మంత్రి ముచ్చటపడ్డారు. వారి మేధస్సును మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నానని మంత్రి సంతోషంగా తెలిపారు. పర్యావరణ హితంగా వారు చేసిన ప్రయోగాలు అద్భుతం అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'దిశ' కేసులో ప్రభుత్వం సీరియస్

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టుకు ప్రభుత్వం లేఖ
- కోర్టు ఏర్పాటుకు అనుమతిచ్చిన హైకోర్టు
- మహబూబ్‌నగర్‌లో ఫాస్ట్ ట్రాక్ కోర్టు
- జిల్లా కోర్టు సెషన్స్ జడ్జిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, డిసెంబర్5(ఆర్ఎన్ఎ) : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ హత్యాచారం కేసుని తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో నిందితులను వీలైనంత త్వరగా కఠినంగా శిక్షించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకోసం చర్యలు చేపట్టింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కేసీఆర్ ప్రభుత్వం హైకోర్టుకి లేఖ రాసింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ త్వరగా పూర్తిచేసి నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం కోరింది. ఫాస్ట్ ట్రాక్ ఏర్పాటు కోసం ప్రభుత్వం తరఫున న్యాయశాఖ కార్యదర్శి సంతోష్ రెడ్డి హైకోర్టుకి లేఖ రాశారు. ఇదిలా ఉంటే దిశ కేసులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుపై హైకోర్టు సానుకూలంగా స్పందించింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు సమ్మతిస్తూ న్యాయస్థానం ప్రభుత్వానికి సమాచారమిచ్చింది. మహబూబ్‌నగర్‌లో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయనుంది. మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు సెషన్స్ జడ్జిని నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. జిల్లా కోర్టుకు స్పెషల్ కోర్టు హోదా ఇస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. బుధవారం రాత్రి వరకు నిందితులను కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. కస్టడీకి ఇస్తే... కోర్టులోనే ఐడెంటిటీ పరేడ్ నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించే అవకాశం ఉందని సమాచారం.

హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ దగ్గర వెటర్నరీ డాక్టర్ దిశ.. నలుగురు కామాంధుల చేతుల్లో దారుణంగా అత్యాచారం, హత్యకు గురి కావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన అమ్మాయి తిరిగి ఇంటికి క్షేమంగా వస్తుందో రాదో అని కంగారు పడుతున్నారు. వెటర్నరీ డాక్టర్ దిశ హత్యాచారం ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. దిశ నిందితులను వెంటనే ఉరి తీయాలని డిమాండ్ చేస్తున్నారు. దిశ నిందితులు ప్రస్తుతం చర్లపల్లిలో జైల్లో ఉన్నారు. అటు దిశ నిందితుల కస్టడీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. నిందితుల భద్రతపై పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిందితులను కస్టడీకి ఇస్తే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ అఫెన్స్‌కు వెళ్లలేని పరిస్థితి ఉంది. నిందితులను మాకు వదిలేయండి, చంపేస్తామంటూ ప్రజలు ఆందోళనలు చేస్తుండడంతో వారి భద్రత ఎలా అని పోలీసుల టెన్షన్ పడుతున్నారు. చర్లపల్లి జైలు దగ్గర టెన్షన్ వాతావరణం ఉంది. ఇదిలా ఉంటే దిశ కేసులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుపై హైకోర్టు సానుకూలంగా స్పందించింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు సమ్మతిస్తూ న్యాయస్థానం ప్రభుత్వానికి సమాచారమిచ్చింది. జిల్లా కోర్టుకు స్పెషల్ కోర్టు హోదా ఇస్తూ త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి.

# అతరిక్ష పరిశోధనలపై ప్రజల్లో ఆసక్తి

**భారత అంతరిక్ష పరిశోధన పితామహుడు సారాభాయ్**

**అంతరిక్ష పరిశోధనకు పునాదులు వేసిన మహా వ్యక్తి**

**నిట్‌లో విక్రమ్ సారాభాయ్ స్మారక ఉపన్యాసం**

**నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ విజయరామన్**

వరంగల్, డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులతో పాటుగా సామాన్య ప్రజానీకానికి ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వి జయరామన్ అన్నారు. డాక్టర్ విక్రమ్ అంబాలాల్ సారాభాయ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నేషనల్ రిమోట్ రిమోట్ స్పేస్ సెంటర్ ఆధ్వర్యంలో ఎన్ఐటి వరంగల్ బి ఆర్ అంబేద్కర్ హాలులో రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన అంతరిక్ష పరిశోధన ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు విక్రమ్ సారాభాయ్ స్మారక ఉపన్యాసం సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రమ్ సారాభాయ్ భౌతిక శాస్త్రవేత్త భారత అంతరిక్ష పరిశోధన పితామహుడు అని చెప్పారు. భారతదేశ భవిష్యత్ అవసరాలకు సాటిలైట్ అవసరం ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ కు ఒప్పించి దేశ అంతరిక్ష పరిశోధనకు పునాదులు వేసిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంలో మనం ఎవరికి తీసుకోకుండా ఉండాలని ఆ దిశగా వ్యక్తి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగాన్ని సామాన్యులకు అందుబాటుకు తేవాలనే తపనతో తోటి శాస్త్రవేత్తలను ప్రోత్సహించారని కొనియాడారు. అంతరిక్ష పరిశోధనలలో ఇస్రో చైర్మన్ నుండి కింది స్థాయి వరకు ప్రశ్నించే మనస్తత్వం ఉండడంతో అంతరిక్ష పరిశోధనలో ఫెయిల్ అయిన సందర్భంలో తను బాధ్యుడని సక్సెస్ అయితే తోటి శాస్త్రవేత్తల విజయమని గర్వంగా చాటింగ్ చెప్పడం వల్ల అబ్దుల్ కలాం లాంటి సైంటిస్టులు ఎదిగారని చెప్పారు. అంతరిక్ష పరిశోధన అభివృద్ధి దేశ శాస్త్ర సాంకేతిక రంగాన్ని అభివృద్ధిలో ఇతర శాస్త్రవేత్తలు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవడం వల్లనే ఇతర దేశాలతో పోటీపడి సాంకేతిక రంగాన్ని దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించినట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. జిల్లాలో ఏర్పాటు చేసే అంతరిక్ష పరిశోధనలు భవిష్యత్ తరాల వారికి ఆసక్తిని పెంపొందించి ఈ రంగాల్లో ఎదిగేందుకు దోహదవడుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ వి రమణ రావు మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలు వలన దేశ శాస్త్ర సాంకేతిక రంగం ఇతర దేశాలకు సాటిగా నిలిచిందని దాని ఫలితాలను పొందుతున్నట్లు చెప్పారు. ఎన్ఐటి వరంగల్ లో పరిశోధనలకు పెద్ద పీట వేసి దేశవ్యాప్తంగా వందలాది ఇనిస్టిట్యూట్లలో ఎన్ఐటి కీర్తి ప్రతిష్టలు చెప్పలేమని చెప్పారు దేశంలో మొట్టమొదటి ఆర్ ఈ సి మాత్రమే కాకుండా ఇంజనీరింగ్ సైన్స్ విషయంలో భారతదేశంలో ప్రముఖ ఇనిస్టూట్ గా గుర్తింపు పొందినట్లు చెప్పారు అంతరిక్ష పరిశోధన ప్రదర్శనపై ఇక్కడ ఏర్పాటు చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని విక్రమ్ సారాభాయ్ శతజయంతి మహాత్మా గాంధీ 150వ జయంతి ఎన్ఐటి వరంగల్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు ఒకేసారి జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. స్పెషల్ కలెక్టర్ ఎం మన చౌదరి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ ద్వారా ఒక లక్ష్యంతో చదువుతూ అంతరిక్ష ప్రయోగాలు పరిజ్ఞానాన్ని అలవర్చుకొని అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకొని శాస్త్రవేత్తలుగా ఆసక్తిని పెంపొంది ంచుకోవాలని అన్నారు.నేషనల్ రిమోట్స్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ రాజశ్రీ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలు ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు ఈ ప్రదర్శనలు ఈ సంవత్సరం వివిధ రాష్ట్రాల్లో ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసి అంతరిక్ష పరిశోధన లో విద్యార్థులకు ఆసక్తిని పెం పొందించేందుక కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిఈఓ నారాయణరెడ్డి, ఎన్ఐటి స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ ఎల్ఆర్జి రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చంద్ర రెడ్డి, ఐసిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈ వి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమే ఆశ్చర్యపోయేలా యాదాద్రి పునర్ నిర్మాణం

**అపచారం చేసింది తప్పుడు వార్తుల రాసిన వారు**

**కెసిఆర్ చొరవతో వేల ఏళ్లనాటి యాదాద్రికి మహర్దశ**

**ఆలయ అర్చకుల వివరణ**

హైదరాబాద్,డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): యాదాద్రి ఆలయంలో అపచారాలు జరిగినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని యాదాద్రి అర్చకులు, యాడా అధికారులు వెల్లడించారు.ఆంధ్రజ్యోతి దిన పత్రికలో వచ్చిన కథనంపై ఆ ఆలయ ప్రధాన అర్చకులు నర్సింహాచార్యులు స్పందించారు. హైదరాబాద్‌లోని బేగంపేటలో మీడియాతో ఆలయ అర్చకులు మాట్లాడారు.

గత పాలకులు ఎవరూ ఆలయాలను పట్టించుకోలేదన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా సీఎం కేసీఆర్ యాదాద్రి ఆలయాన్ని పునర్ నిర్మిస్తున్నారని యాదాద్రి ప్రధాన అర్చకులు నర్సింహాచార్యులు తెలిపారు. ఆంధ్రజ్యోతి దిన పత్రిక కథనం కొన్ని వేల కోటాను కోట్ల భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా ఉందన్నారు. దీన్ని ఖండిస్తున్నామన్నారు. నరసింహుడికి కోరలు ఉండడ సహజం, కోరలు ఉంటే ఉగ్రమూర్తా అని ఆయన ప్రశ్నించారు. మార్పులు, చేర్పులు ధర్మ సహజమైనవి అన్నారు. యాదాద్రి అభివృద్ధి పట్ల సీఎం కేసీఆర్ సంకల్పం ప్రశంసనీయమన్నారు. లోకోత్తర స్థాయిలో గోపురాల నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. యాదాద్రి నర్సింహస్వామి మహాశక్తి శాలి అని అర్చకులు తెలిపారు. నర్సింహుడి నాలుక బయటికే ఉంటుందన్నారు. ప్రపంచంలో ఏ నర్సింహా స్వామి చిత్రాన్ని చూసినా అలాగే ఉంటుందని అర్చకులు తెలిపారు. కొన్ని వేల సంవత్సరాల నుంచి పూజారి వృత్తిలో ఉన్నవాళ్లమన్నారు. స్వామి వారికి అభిషేకం చేసేవారు మాత్రమే స్వామి వారి మూలవిరాటును ముట్టుకుంటారని అర్చకులు తెలిపారు. వారికి మాత్రమే ఆ అర్హత ఉందన్నారు. నారసింహా రూపమే ఉగ్రరూపమన్నారు. 15 అంగులా మేర ఉన్న సింధూరాన్ని మాత్రమే వేం తొలగించామన్నారు. సింహానికి సహజంగా కోరలు ఉంటాయని, విగ్రహానికి కోరలు ఉన్నంత మాత్రమే అది ఉగ్ర రూపమా అని అర్చకులు ప్రశ్నించారు. అమ్మవారితో కొలువైన స్వామి శాంతమూర్తి అని తెలిపారు. మూలవిరాట్టు చెక్కుచెదరలేదు, కేవలం సింధూరాన్ని మాత్రమే తొలగించామన్నారు. పని కోసం ప్రధాన ఆలయం లోపలికి అందర్నీ పంపాల్సి వస్తోందని ఆలయ ఈవో గీత చెప్పారు. లోపల గర్భాలయంలో ఎటువంటి పని జరిగినా, అర్చకులు వాటిని సమీక్షిస్తున్నారన్నారు. ప్రధాన ఆలయం పనులన్నీ ముగిసినట్లు ఈవో గీత తెలిపారు. విద్యుత్ దీపాలు, ఫ్లోరింగ్ మిగిలినట్లు చెప్పారు. జనవరి నెలాఖరు వరకు ఆలయం పనులన్నీ సంపూర్ణంగా పూర్తి అవుతాయన్నారు.

# నగరానికి ఈజిప్టు ఉల్లిగడ్డ

## కిలో 60 లోపే అమ్మేందుకు చర్యలు

హైదరాబాద్,డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): ఉల్లిగడ్డ ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో ధరల నియంత్రణకు ప్రభుత్వం ఈజిప్టు నుంచి ఉల్లి దిగుమతి చేసుకోడానికి సన్నాహాలుచేస్తోంది. రిటైల్ మార్కెట్‌లో ఇప్పటికే 100 నుంచి 150 రూపాయలకు ఉల్లి అమ్మకాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో మార్కెటింగ్‌శాఖ ఈజిప్టు నుంచి 500 మెట్రిక్‌టన్నుల ఉల్లిగడ్డను దిగుమతి చేసుకోవాలని నిర్ణయించినట్టు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ముందుగా 100 మెట్రిక్‌టన్నుల ఉల్లి 7వ తేదీన నగరానికి రానున్నట్టు అధికారులు తెలిపారు. సరూర్‌నగర్, మెహదీపట్నం రైతు బజార్లలో వీటిని అమ్మనున్నట్టు సమాచారం. ప్రతి రోజూ సాయంత్ర 4గంటల నుంచి 7గంటల వరకు ఉల్లిని విక్రయిస్తారు. ఈజిప్టు నుంచి సేకరించిన ఉల్లిగడ్డను కిలోకు 60 రూపాయలలోపే విక్రయించనున్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉల్లిగడ్డకు ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు కోరినట్టు అధికారులు తెలిపారు. తద్వారా వినియోగ దారులకు చాలా తక్కువ ధరకే ఉల్లిగడ్డను అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అమ్మకాల సందర్భంగా వినియోగ దారుల నుంచి వచ్చే స్పందనను బట్టి మరింతగా దిగుమతి చేసుకుంటామన్నారు. ఈజిప్టు ఉల్లి రంగులోనూ, రుచిలోనూ మన లోకల్ ఉల్లిగడ్డతో పోలిస్తే కొంత తేడా ఉంటుంది. ఉల్లిగడ్డ విషయంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా మహారాష్ట్రపైనే ఆధారపడి వుంది. అయితే ప్రస్తుత పరిస్థితిలో ఉల్లి కొరత ఎక్కువగా వుంది. కానీ ఉన్నకొద్దిపాటి ఉల్లి మార్కెట్‌కు తరలించాలంటే రవాణా ఛార్జీలు పెరిగిపోవడంతో ధరలు అధికం అవుతున్నట్టు అధికారులు తెలిపారు.

# దిశను బతికుండగానే చంపిన ముష్కరులు?

**నిజాలు కక్కిన ప్రధాన నిందితుడు అరీఫ్**

**జైలులోనే నిజాలు వెళ్లగక్కిస్తున్న పోలీసులు**

హైదరాబాద్,డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): శంషాబాద్ పరిసరాల్లో దారుణ హత్యాచారానికి గురైన దిశ కేసులో ఒక్కో నిజం ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. మనిషి రూపంలో ఉన్న నలుగురు రాక్షసులు దిశపై ముందు అత్యాచారం చేసి ఆ తరువాత బతికుండగానే సజీవ దహనం చేశారని తెలుస్తోంది. దిశను సజీవ దహనం చేసినట్లు వెల్లడైంది. చర్లపల్లి జైల్లో ఉన్న నలుగురు నిందితుల్లో ఒకడైన ఆరీఫ్ ఈ మేరకు పోలీసు అధికారులకు చెప్పాడని సమాచారం. నలుగురు నిందితులపై జైల్లో ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు.. వారి నుంచి మరింత సమాచారం రాబట్టుకునేందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. జైలు సిబ్బందితో మాటలు కలిపిన ప్రధాన నిందితుడు ఆరిఫ్.. కీలక విషయాలను వెల్లడించాడు. దిశను బ్రతికుండగానే నిప్పు పెట్టినట్లు ఒప్పుకున్నాడు. చేసిన దాష్టికాన్ని ఎలాంటి జంకుబొంకు లేకుండా ఆరిఫ్ వెల్లడించాడు.రోడ్డుపై ఉన్న దిశను కాళ్లు, చేతులు బంధించి లాక్కెళ్లినట్లు ఆరిఫ్ చెప్పుకొచ్చాడు. భయంతో దిశ గట్టిగా అరవడంతో తన వద్దనున్న మద్యం సీసాను దిశ నోట్లో పెట్టి బలవంతంగా మద్యం తాగించినట్లు ఆరిఫ్ చెప్పాడు. దీంతో ఆమె స్పృహ కోల్పోయిందని వెల్లడించాడు. అలా నలుగురు నిందితులు దిశపై పాశవికంగా అత్యాచారానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ఆ తరువాత ఆమెను మళ్లీ లారీ పైకి ఎక్కించి అక్కడ కూడా అత్యాచారానికి పాల్పడినట్లు చెప్పుకొచ్చాడు. మద్యం మత్తు, గ్యాంగ్ రేప్‌తో మానసికంగా అతలాకుతలం అయిపోయిన దిశ.. తమ బెదిరింపులతో మరింత భయాందోళనకు గురై చివరకు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయిందని చెప్పుకొచ్చాడు. దీంతో ఆమెను చటాన్‌పల్లి వంతెన వద్దకు తీసుకెళ్లి బతికుండగానే నిప్పంటించి పరారయ్యామని జైలు సిబ్బందికి ఆరిఫ్ వివరించినట్లు తెలుస్తోంది. అత్యాచారం చేసిన తరువాత ఎవరూ గుర్తుపట్టలేనంతగా శరీరాన్ని కాల్చేస్తే సాక్ష్యాలు దొరక్క తప్పించుకోవచ్చునని భావించినట్లు ఆరిఫ్ వెల్లడించాడు. అయితే వ్యవహారం ఇంతదూరం వస్తుందని భావించలేదని చెప్పుకొచ్చాడు. దిశ హత్యాచారం కేసులో సేకరించిన ఆధారాలను పోలీసులు ఫోరెన్సిక్ లాబొరేటరీకి పంపారు. కొద్ది రోజుల్లో దీనికి సంబంధించిన రిపోర్ట్ రానుంది. దిశ మృతదేహం వద్ద లభించిన సగం కాలిన దుప్పటి ముక్కలు, ప్యాంట్ జిప్, లోదుస్తులు, ఐడీ కార్డు, చెప్పులను పోలీసులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. డీఎన్ఏ పరీక్షల తర్వాత నిందితుల డీఎన్ఏ పోల్చి విశ్లేషిస్తారు. డీఎన్ఏ శాంపిల్స్ సరిపోలితే నిందితులు తప్పించుకునే అవకాశం పూర్తిగా మూసుకుపోయినట్లే అని అధికారులు చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో యూరోపియన్ జర్నలిస్టుల బృందం

హైదరాబాద్,డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి పథకాలను అధ్యయనం చేసేందుకు సెంట్రల్ యూరోపియన్ దేశాలకు చెందిన జర్నలిస్టుల బృందం బుధవారం నగరానికి చేరుకుంది.

పోలాండ్, చెక్, హంగేరి, క్రోషియా, రొమేనియా, బల్గేరియా దేశాల నుంచి పలువురు జర్నలిస్టులు, ఎడిటర్లు ఈ బృందంలో ఉన్నారు. ఈ బృందానికి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి విజయ్‌గోపాల్, విదేశీ వ్యవహారాలశాఖ, ఎక్స్‌టర్నల్ పబ్లిసిటీ డివిజన్ అండర్ సెక్రటరీ ఫక్రుద్దీన్ అహ్మద్ వీరికి స్వాగతం పలికారు. ఈ బృందం రెండు రోజులపాటు హైదరాబాద్ నగరంలో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా గోల్కొండ టూంబ్స్, గోల్కొండలోని లైటింగ్‌షోను తిలకించారు. గురువారం జీఎంఆర్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్, గచ్చిబౌలిలోని టీ-హబ్, ఐఎస్‌బిలను ఈ బృందం సందర్శించనుంది. శుక్రవారం ఈ బృందం ఢిల్లీకి వెళ్తుంది.

# జిల్లాలో పరిశ్రమల స్థాపనలో కుడా క్రియాశీల పాత్ర

## అవార్డు అందుకున్నకలెక్టర్ ప్రశాంత్ పాటిల్

వరంగల్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ జిల్లాలో పరిశ్రమ స్థాపనకు క్రియాశీలక పాత్ర పోషించినందుకు రాష్ట్ర పరిశ్రమల, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ అందుకున్నారు హైదరాబాద్ లో బుధవారం ఉదయం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థకు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది టీఎస్ ఐపాస్ జిల్లాలో ప్రభుత్వం నిర్దేశిరచిన ప్రకారంగా పారదర్శక ప్రతిష్టాత్మక అమలులో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు రాష్ట్ర పరిశ్రమల శాఖ బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డులు ప్రకటించింది. గత ఐదేళ్లలో కుడాటీఎస్ ఐపాస్ లో పరిశ్రమల స్థాపనకు నిబంధనల మేరకు 15 రోజుల్లో అనుమతులు మంజూరు చేయడం వలన ఈ అవార్డు దక్కింది. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చరిత్రలోనే ఈ అవార్డును పొందినందున,పట్టణాభివృద్ధి సంస్థ పురోగతి పనితీరుకు నిదర్శనంగా నిలిచింది. కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తో పాటు ఇన్చార్జి వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ ఉత్తమ పురస్కారాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా స్వీకరించారు.

# ఆటో డ్రైవర్లకు ఉచితంగా డ్రెస్సుల పంపిణీ

## దాతలను అభినందించిన చీఫ్‌విప్ దాస్యం

వరంగల్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ఆటో డ్రైవర్లకు డ్రెస్ కోడ్ సంబంధించిన బట్టలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ పంపిణీ చేశారు. హసన్పర్తి మండలంలోని పెగడపల్లి మాజీ సర్పంచ్ రెడ్ల రాజేందర్ జ్ఞాపకార్థం పెగడపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లకు బట్టలను పంపిచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ నరెడ్ల రాజేందర్ గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన జ్ఞాపకార్థం ఆటో డ్రైవర్లకు డ్రెస్ కోడ్ సంబంధించిన బట్టలను పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సీఐ డేవిడ్ రాజు, మాక్స్ కేర్ హాస్పిటల్ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, నరెడ్ల రాజేందర్ కుమారుడు పెగడపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్, కుడా డైరెక్టర్ వనం రెడ్డి, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు రవి యాదవ్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు అంతకుముందు తన క్యాంపు కార్యాలయంలో మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్సంపల్లి సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా ఆటో డ్రైవర్లకు డ్రెస్ కోడ్ బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విస్సంపల్లి సంజీవ్ సేవలను కొనియాడారు. ఆటో డ్రైవర్స్ సంక్షేమం కోసం బాధ్యత తీసుకొని పనిచేస్తున్న సంఘ నాయకుడు అని ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవలు అందించి ఆపదలో ఆదుకోవడం ముందుకు రావాలని ప్రభుత్వ విప్ అన్నారు.

# మహిళల రక్షణకు ముందుకు వచ్చిన పంజాబ్

## ఉచితంగా ఇంటి వద్ద దిగబెట్టనున్న పోలీసులు: సీఎం

చండీగఢ్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): దేశంలో చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని పంజాబ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్యలో బయట ఒంటరిగా ఉన్న మహిళలను పోలీసులే ఉచితంగా వారి ఇళ్ల వద్ద దిగబెట్టనున్నట్టు పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. ఇందుకోసం మహిళలు 100, 112, 181 నెంబర్లకు ఫోన్ చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని అందుబాటులో ఉండేలా చూడాలని డీజీపీ దిన్‌కర్ గుప్తాను సీఎం ఆదేశించారు.

మహిళలు చేరుకోవాల్సిన ప్రదేశానికి టాక్సీ గానీ, భద్రతతో కూడిన రవాణా సదుపాయం గానీ లేకపోతే పోలీసులు వారికి సాయం అందిచనున్నారు. వారిని గమ్యస్థానాలకు చేర్చే సమయంలో ఒక మహిళ కానిస్టేబుల్ తోడుగా ఉండనున్నారు. ఇందుకోసం కేటాయించిన వాహనాలు రాష్ట్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయాలతో పాటు, ఇతర ముఖ్య నగరాల్లో అందుబాటులో ఉంఉనున్నాయి. జిల్లా స్థాయిలో డీఎస్పీ గానీ, ఏసీపీ గానీ ఈ పథకానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. కాగా, ఇటీవల హైదరాబాద్ నగర శివార్లలో వైద్యురాలిపై అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటన పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# హెల్మెట్ ధరించడం తప్పనిసరి కాదు

## -గుజరాత్ మంత్రి

న్యూఢిల్లీ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): గుజరాత్ పట్టణాల్లో ద్విచక్ర వాహన చోదకులకు రాష్ట్ర ప్రభుత్వం కాస్త ఉపశమనం కల్పించింది. పురపాలక సంఘాల పరిధిలో వాహనాలను నడిపేటపుడు హెల్మెట్లను ధరించడం తప్పనిసరి కాదని ప్రకటించింది. అయితే గ్రామీణ రోడ్లు, జాతీయ, రాష్ట్ర హైవేలపై ప్రయాణించేటపుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని పేర్కొంది. పట్టణాలు, నగరాల్లో ప్రయాణించేటపుడు మాత్రమే ఈ సడలింపు వర్తిస్తుందని తెలిపింది. గుజరాత్ మంత్రి ఆర్ స్సీ ÷దు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో మరణాలను నిరోధించేందుకు హెల్మెట్ ధారణ తప్పనిసరి చేశామని, అయితే చాలా మంది ప్రజలు ఆగ్రహంతో ఫిర్యాదులు చేస్తున్నారని చెప్పారు. నగరాలు, పట్టణాల్లో చిన్న చిన్న పనులకు వెళ్ళేటపుడు కూడా హెల్మెట్లను ధరించాలంటే కష్టంగా ఉంటోందని, కూరగాయల దుకాణానికి వెళ్తే, హెల్మెట్‌ను ఎక్కడ పెట్టాలో తెలియడం లేదని చెప్పారని తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం గతంలో మరొక ఉపశమనం కల్పించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలు నిర్దేశిరచిన జరిమానాలను బాగా తగ్గించింది.

# చిదంబరంపై బీజేపీ ప్రతీకార చర్య - రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ఐఎన్ఎక్స్ మీడియా కేసులో మాజీ కేంద్ర మంత్రి చిదంబరానికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. చిదంబరాన్ని 106 రోజుల పాటు జైలులో ఉంచారని, ఇది ప్రతీకారంతో చేపట్టిన చర్య అని రాహుల్ విమర్శించారు. జస్టిస్ ఆర్ భానుమతి నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం చిదంబరానికి బెయిల్ ఇచ్చింది. తీహార్ జైలు నుంచి చిదంబరం బయటకు రానున్నారు. చిదంబరానికి సుప్రీం బెయిల్ ఇవ్వడం సంతోషంగా ఉందని రాహుల్ అన్నారు. కోర్టు ముందు చిదంబరం తన నిర్దోషిత్వాన్ని ప్రూవ్ చేస్తారన్న నమ్మకం ఉందని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు.

# సాంస్కృతిక సారథిలో ఉద్యోగం కోసం దరఖాస్తు

## -నిజమేనని తెలిపిన గద్దర్

హైదరాబాద్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంస్కృతిక సారథిలో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న మాట వాస్తవమేనని ప్రజాగాయకుడు గద్దర్ తెలిపారు. పాటకు, కళకు, అక్షరానికి వయసు, కులం, ప్రాంతంతో సంబంధం ఉండదని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను కోరుకున్నది కళాకారుని ఉద్యోగమేనని, ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించేందుకు అవకాశం వస్తుందని భావించి దరఖాస్తు పెట్టుకున్నానని తెలిపారు. దయచేసి అందరూ తన కోసం కోట్లాడి ఉద్యోగం ఇప్పించాలని కోరారు. 73 ఏళ్ళ వయసులో తాను ఆడి, పాడకపోయినా ఫరవాలేదని, ఇప్పుడున్న కళాకారులు పాడుతుంటే వాళ్ళ వద్ద డప్పులు మోస్తానని తెలిపారు. రసమయి బాలకిషన్ తనను కలవలేదని క్లారిటీ ఇచ్చారు. కొంతమంది మిత్రులతో నా గురించి ఆయన చర్చించారని తెలిపారు. ప్రస్తుతం నిశ్శబ్దమే ఒక ప్రొటెస్ట్ రూపంగా కనిపిస్తోందని, ఇలాంటి పరిస్థితుల్లో తాను ఉద్యోగం గురించి చేసిన దరఖాస్తుపై చర్చ జరిగితే అంది సంతోషమేనని అన్నారు.

# దిశ తల్లిదండ్రులకు రంగరాజన్ పరామర్శ

## ముష్కరులకు అంగచ్ఛేదనే సరైన శిక్ష అని వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): దిశ కుటుంబ సభ్యులను చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. నిందితులకు కఠిన శిక్షలు పడాలని అన్నారు. న్యాయవ్యవస్థ కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యాచారం విషయంలో న్యాయస్థానాలు నిందితులపట్ల కొంచెం కూడా కనికరం చూపించొద్దని కోరారు. ట్రయల్ కోర్టు ఏ తీర్పు అయితే ఇస్తుందో అదే ఫైనల్ కావాలని రంగరాజన్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. అత్యాచారాల విషయంలో కేంద్రం కూడా కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. అత్యాచారానికి పాల్పడిన నిందితులకు అంగచ్ఛేదన చేయాలని అన్నారు.

# తగ్గని ఉల్లి ధరలు

**- కిలో ఉల్లి ధర రూ. 150**
**- తగ్గిన సరఫరా.. ఉల్లిజోలికెళ్లని సామాన్య ప్రజలు**
**- వచ్చే సంక్రాంతి తర్వాతనే మార్కెట్‌లోకి కొత్తపంట**
**- అప్పటి వరకూ ధరల పోటు తప్పదంటున్న వ్యాపారులు**

హైదరాబాద్, డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ఉల్లి ధరలు ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రూ. 100పలికిన ఉల్లి ధరలు ఇప్పుడు అమాంతం రూ. 150 దాటిపోయాయి. తాజాగా బుధవారం హోల్‌సేల్ మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లిధర గరిష్టంగా 15వేల రూపాయలు పలికింది. ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రధానహోల్‌సేల్ మార్కెట్‌లకు ఉల్లిసరఫరా బాగా తగ్గిపోయింది. మహారాష్ట్రలోని నాసిక్ మార్కెట్ నుంచే ఉల్లిగడ్డ వివిధ రాష్ట్రాలకు తరలిపోతోంది. హైదరాబాద్ నగరానికి సాధారణ రోజుల్లో అయితే రోజుకు 150 నుంచి 170లారీల ఉల్లిగడ్డ దిగుమతి అయ్యేది. కానీ ప్రస్తుతం మహారాష్ట్రలో కొరత కారణంగా నగరానికి 30లారీల ఉల్లికూడా రావడం లేదని హోల్‌సేల్ వ్యాపారులు తెలిపారు. నగరానికి మహారాష్ట్ర నుంచే అత్యధికంగా ఉల్లిసరఫరా అవుతుంది. తెలంగాణ, ఆంధ్ర నుంచి ఉల్లిధర పూర్తిగా తగ్గిపోయింది. కర్నాటక నుంచి కొద్దిమొత్తంలో వస్తున్నా అది కూడా నగర అవసరాలకు సరిపోవడం లేదు. దీంతో కొందరు వ్యాపారులు ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారు. రిటైల్ మార్కెట్‌లో ఉల్లిధర ఇప్పటికే కిలోకు 150 నుంచి 200 రూపాయలకు చేరింది. దీంతో సాధారణ ప్రజలు ఉల్లికొనాలంటేనే భయపడుతున్నారు. హైదరాబాద్ నగరానికి సరఫరా అవుతున్న ఉల్లిగడ్డలో అధికశాతం మురిగిపోయినదే వస్తోందని వ్యాపారులు తెలిపారు. మహారాష్ట్రలో భారీవర్షాల కారణంగా ఉల్లిపంట పూర్తిగా దెబ్బతినిపోయింది. దెబ్బతిన్నఉల్లినే ఆయా రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. దీంతో హైదరాబాద్ మార్కెట్‌కూ మురిగిపోయిన ఉల్లిగడ్డనే సరఫరా అవుతోంది. అయినా దానిని కూడా ధరలు పెంచి అమ్ముతున్నారు. ప్రస్తుతం పెరిగిన ఉల్లిధరల నేపథ్యంలో ధరల నియంత్రణ అన్నది మార్కెటింగ్‌శాఖ అధికారుల చేతుల్లో లేకుండాపోయింది. వ్యాపారులు, మధ్య దళారులే ధరలను నిర్ణయిస్తున్నారు. ప్రభుత్వం కేవలం మొక్కుబడిగా కొద్దిమొత్తంలో సబ్సిడీ ఉల్లిని అమ్ముతున్నా అది అందరికీ అందడం లేదు. వచ్చే సంక్రాంతి తర్వాతనే కొత్తపంట మార్కెట్‌కు వస్తుంది. అప్పటి వరకూ ధరల పోటు తప్పదంటున్నారు.

కర్నూల్ మార్కెట్‌లో రూ.12,510..

కర్నూలు మార్కెట్‌లో ఉల్లిధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నానికి గరిష్ఠంగా క్వింటాలు ఉల్లి ధర రూ.12,510కి చేరుకుంది. వినియోగదారులకు రాయితీపై ఉల్లి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబజార్లలో ఏర్పాటు చేసిన ఉల్లి సరఫరా కేంద్రాల్లో సైతం ఉల్లి నిల్వలు లేక వెలవెలబోతున్నాయి. దీంతో ఉల్లి కొనేందుకు వచ్చిన వినియోగదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. కర్నూలు మార్కెట్‌కు గతంలో ప్రతిరోజూ సుమారు 5 నుంచి 6వేల క్వింటాళ్ల ఉల్లి దిగుబడులు వస్తుండగా, ప్రస్తుతం రోజుకు వెయ్యి క్వింటాళ్ల లోపు ఉల్లిపంట మార్కెట్‌కు వస్తోంది. ఈ దఫా ఉల్లి సాగు పూర్తికావడంతో దిగుబడులు తగ్గుముఖం పట్టాయి. మరోవైపు ప్రజలకు రాయితీపై ఉల్లి సరఫరా చేసేందుకు ఎంత ధరకైనా ఉల్లి కొనుగోళ్లు జరపాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. దీంతో యార్డు అధికారులు, వ్యాపారులు పోటీ పడి కొనుగోళ్లు చేస్తుండడంతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

# రైతుబీమాను సద్వినియోగం చేసుకోవాలి

రంగారెడ్డి,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): రైతుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి శైలజ రైతులను కోరారు. మండలంలోని చిప్పలపల్లి, లేమూరు, నేదునూరు, ముచ్చర్ల, గుమ్మడవెల్లి కొత్తగూడ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించారు. రైతులకు భరోసాగా నిలిచే రైతుబీమా పథకానికి, పాస్ పుస్తకాలు కలిగిన రైతులందరూ దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించారు. ఎవరైనా రైతులు మరణిస్తే వారి వారసులకు ఆర్థిక ఉపశమనాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో రైతులందరూ చేరేలా చూసుకోవాలన్నారు. రబీ సాగుకు అవసరమైన వరి రకాలు, ఇతర పంటల గురించి రైతులకు వివరించారు. రైతు బీమాకు కావాల్సిన ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకాలు జిరాక్స్, రెండు పాస్ పుస్తకాలు, నామిని ఆధార్ జిరాక్స్‌లను అందజేయాలని కోరారు. 18 నుంచి 59 ఏండ్ల వయస్సున్న వారికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రాంచంద్రారెడ్డి, ప్రభాకర్, మల్లారెడ్డి, పరంజ్యోతి, అంజయ్య, ఎంపీటీసీలు మల్లేశ్, రేఖ బాబురావు, యాదయ్య, రైతులు పాల్గొన్నారు.

# బెంగాల్లో గవర్నర్‌కు మమత పొగ

**అసెంబ్లీకి వచ్చినా గేటు మూసుకున్న వైనం**
**తాజా ఘటనపై మండిపడ్డ గవర్నర్ ధన్‌కర్**

కోల్‌కతా,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): పశ్చిమ బెంగాల్ గవర్నర్ జగదీప్ ధన్‌కర్‌కు ఘోర అవమానం ఎదురైంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్న తరుణంలో గురువారం అసెంబ్లీకి వచ్చిన గవర్నర్‌కు ప్రొటోకాల్ మర్యాదలు లభించలేదు. గవర్నర్‌కు మాత్రమే ప్రవేశం ఉన్న గేట్ నంబర్ 3కి తాళాలు పెట్టడంతో దన్‌కర్ మీడియా, అధికారులు ప్రవేశించడానికి ఉద్దేశించిన గేట్ నంబర్ 4 నుంచి అసెంబ్లీలోకి ప్రవేశించవలసి వచ్చింది. ఈ సంఘటన దేశ ప్రజాస్వామిక చరిత్రకు మాయని మచ్చని, ఇది సిగ్గుచేటని ధన్‌కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అసెంబ్లీలో సౌకర్యాలను పరిశీలిస్తానని, లైబ్రరీని సందర్శిస్తానని ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ గేట్ నంబర్ 3కి తాళాలు ఎందుకు వేయవలసి వచ్చిందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా, గవర్నర్ ఆమోదం పొంది రావలసిన బిల్లులు రాకపోవడంతో అసెంబ్లీ స్పీకర్ మంగళవారం సభను అర్ధంతరంగా గురువారం వరకు రెండు రోజులు వాయిదా వేశారు. ఈ పరిస్థితులలో గవర్నర్ గురువారం అసెంబ్లీ సందర్శనకు వచ్చారు. బుధవారం కూడా కోల్‌కతా యూనివర్సిటీని సందర్శించిన గవర్నర్ ధన్‌కర్‌కు చేదు అనుభవం ఎదురైంది. వైస్ ఛాన్సలర్ కార్యాలయ గదికి తాళం వేసి ఉండడంతో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా ఉన్న గవర్నర్ పక్క గదిలో కొద్ది నిమిషాలు వేచి ఉండాల్సి వచ్చింది. విసి సోనాలి చక్రవర్తి బంధోపాధ్యాయ ఎంతకీ రాకపోవడం, ఆమె ఫోన్ కూడా స్విచాఫ్‌లో ఉండడంతో ఆయనకు దిక్కుతోచలేదు. యూనివర్సిటీకి చెందిన సీనియర్ అధికారులు సైతం అక్కడ లేకపోవడంతో కొద్ది సేపటి తర్వాత గవర్నర్ వెనుకకు తిరగాల్సి వచ్చింది.

# ఎన్ని కుట్రలుచేసినా న్యాయమే గెలుస్తుంది

**ఉల్లి ధరలు పెరిగినా పట్టింపులేని ప్రభుత్వం**
**ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినా పట్టించుకోరా**
**పార్లమెంట్ సమావేశాలకు హాజరైన చిదంబరం**
**ప్రభుత్వ తీరుపై మండిపాటు**

న్యూఢిల్లీ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా.. అంతిమంగా న్యాయమే గెలుస్తుందని కాంగ్రెస్ ఎంపి, మాజీ కేంద్రమంత్రి చిదంబరం పేర్కొన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో తాను ఏం చేశానో అందరికి తెలుసు. తనతో పని చేసిన అధికారులు, తనను గమనించిన జర్నలిస్టులకు బాగా తెలుసు అని కేంద్ర మాజీ మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆయన విరుచుకు పడ్డారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో తీహార్ జైలు నుంచి విడుదలైన చిదంబరం గురువారం మీడియాతో మాట్లాడారు. ఆర్థిక వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం కుప్పకూల్చింది. ఆర్థిక వ్యవస్థపై ప్రధాని నరేంద్ర మోదీ ఏనాడు మాట్లాడరు. ఉల్లి ధరలు పెరిగినా ఈ ప్రభుత్వానికి పట్టదు. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు.. వాటి గురించి పట్టించుకోరు. ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు అని చిదంబరం పేర్కొన్నారు. 5శాతం వృద్ధిరేటుతో ఈ ఏడాది ముగిస్తే మనం అదృష్టవంతులమే. అయితే డాక్టర్ అర్వింద్ సుబ్రహ్మణియన్ హెచ్చరికను ఈ సందర్భంగా మనం గుర్తుచేసుకోవాలి. ఈ ప్రభుత్వం చెబుతున్నట్టు దేశ అసలు వృద్ధిరేటు 5 శాతం కాదనీ.. 1.5 శాతం కంటే తక్కువేనని ఆయన చెప్పారని చిదంబరం గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని చిదంబరం సూటిగా ప్రశ్నించారు. ఆర్థిక వ్యవస్థను ఆయన మంత్రులకు వదిలేశారనీ... ఆర్థిక వేత్తలు చెప్పినట్టు ఆర్థిక వ్యవస్థను నిర్వహించే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. 106 రోజుల అనంతరం బుధవారం రాత్రి 8 గంటలకు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునానని చిదంబరం స్పష్టం చేశారు. అలాగే చిదంబరం గురువారం పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో చిదంబరం బెయిల్‌పై నిన్న విడుదలైన విషయం విదితమే. ఈ కేసులో తీహార్ జైలులో చిదంబరం 106 రోజులు శిక్ష అనుభవించారు. ఆయన రాజ్యసభకు హాజరయ్యారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు చిదంబరం. 106 రోజుల తర్వాత తనకు స్వేచ్ఛ లభించిందని చిదంబరం పేర్కొన్నారు. పార్లమెంట్ ఆవరణలో ఉల్లి ధరలపై కాంగ్రెస్ ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిదంబరం పాల్గొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రాజకీయ నేతలను మోదీ ప్రభుత్వం జైళ్లలో పెడుతోందంటూ ఆయన దుయ్యబట్టారు. రాత్రి 8 గంటలకు నేను జైలు నుంచి బయటికి వచ్చి స్వేచ్ఛా వాయువులు పీల్చినప్పుడు... నేను చేసిన తొలి ఆలోచన, ప్రార్థన 75 లక్షల మంది కశ్మీర్ ప్రజల కోసమే. 2019 ఆగస్టు 4 నుంచి వారు తమ ప్రాథమిక హక్కులకు నోచుకోలేదు. ప్రత్యేకించి ఎలాంటి అభియోగాలు లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధంలోకి తీసుకోవడం నన్ను ఆందోళనకు గురిచేసింది. స్వేచ్ఛను ఎవరూ విభజించలేరు. మనం మన స్వేచ్ఛను కాపాడుకోవాలంటే... వాళ్ల స్వేచ్ఛ కోసం కూడా పోరాడాలని చిదంబరం పిలుపునిచ్చారు. కాగా ప్రధాని మోదీ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'అచ్చే దిన్' పైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాగా ఐఎన్ఎక్స్ మీడియా కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున దానిపై స్పందించేందుకు చిదంబరం నిరాకరించారు. జైలు నుంచి విడుదలైన చిదంబరం.. సోనియా గాంధీని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఐఐటి విద్యార్థుల మరణమృదంగం

**చదువుల్లో ఒత్తిడితో ఆత్మహత్యలు**
**కేంద్రం వెల్లడి**

చెన్నై,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీ క్యాంపస్‌లలో గడచిన ఐదేళ్లలో 50 మంది విద్యార్థులు మృతి చెందారు. వీరిలో అత్యధిక శాతం మంది ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే పలువురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారంటూ కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా ఐఐటీ గౌహతిలో 14 మంది విద్యార్థులు మృతి చెందారు. అలాగే ఐఐటీ మద్రాస్, ఐఐటీ బాంబేలో ఏడుగురు చొప్పున విద్యార్థులు క్యాంపస్‌లో మృతి చెందారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్ ఈ విషయాలను వెల్లడించారు. ఎన్‌కే ప్రేమ్ చంద్ అడిగిన ప్రశ్నకు రమేష్ పోఖ్రియాల్ సమాధానం చెప్పారు. కాగా ఐఐటీ క్యాంపస్‌లలో పెరిగిపోతున్న ఆత్మహత్యలకు కారణాలను కనుగొనేందుకు మానవ వనరుల అభివృద్ధిశాఖ ఐఐటీ కాన్పూర్ మాజీ చైర్మన్ ఎం ఆనందకృష్ణన్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులలో చాలామంది చదువుల కారణంగా ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ఇటువంటి వారికి కౌన్సెలింగ్ ఇప్పించాలని కమిటీ సూచించింది.

# ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ సేవలందించాలి

**-కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి**



కరీంనగర్, డిసెంబర్ 5(నేటినిజం ప్రతినిధి):బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ఫిర్యాదులు అందిన సంఘటనా స్థలానికి చేరుకుని సేవలందించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఇందుకోసం పటిష్టమైన సమాచార వ్యవస్తను రూపొందించుకోవాలని పేర్కొన్నారు.

గురువారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్‌హాల్లో బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీ వినియోగంతో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. అర్ధరాత్రుల్లో రోడ్లపై జన్మదిన వేడుకలు నిర్వహించడం, మారణాయుధాలు ధరించి పాల్గొనడం, అర్ధరాత్రి వరకు దుకాణాలు తెరచిఉండటం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే సంఘటనలకు పాల్పడిన వారిపై ఈ-పెట్టి కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. లాంటిబ్లూకోల్ట్స్ బృందాలు అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించుకోవాలన్నారు. గస్తీ తిరుగుతున్న ప్రాంతాలకు చెందిన ప్రజలతో తరచూ సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. విధినిర్వాహణకు సహకరించే ప్రజలకు కృతజ్ఞతలు తెలుపాలని చెప్పారు. సమర్థవంతమైన సేవలందించే బ్లూకోల్ట్ బృందాలకు ప్రోత్సాహకాలను అందజేస్తామన్నారు. ఎక్కువగా నేరాలు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలుగా గుర్తించిన ప్రదేశాల్లో గస్తీని ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, ఛేదనలో సిసి కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు. పోలీస్‌శాఖ ప్రతిష్టను పెంపొందించేకు చేసే ప్రతి పనికి రివార్డులను అందజేస్తామని ప్రకటించారు.

కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(ఎల్ అండ్ఓ) ఎస్ శ్రీనివాస్, సిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్లు విజయ్‌కుమార్,సిహెచ్ రమేష్, ఐటిసెల్, సైబర్‌ల్యాబ్ ఇంఛార్జి ఆర్ఎస్ఐ టి మురళి తదితరులు పాల్గొన్నారు.

# అంతిమంగా న్యాయమే గెలుస్తుంది : చిదంబరం



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఐఎన్ఎక్స్ మీడియా కేసులో తీహార్ జైలు నుంచి విడుదలైన కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు పి. చిదంబరం గురువారం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా.. అంతిమంగా న్యాయమే గెలుస్తుందని చిదంబరం పేర్కొన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో తాను ఏం చేశానో అందరికి తెలుసు. తనతో పని చేసిన అధికారులు, తనను గమనించిన జర్నలిస్టులకు బాగా తెలుసు అని కేంద్ర మాజీ మంత్రి చెప్పారు. ఆర్థిక వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం కుప్పకూల్చింది. ఆర్థిక వ్యవస్థపై ప్రధాని నరేంద్ర మోదీ ఏనాడు మాట్లాడరు. ఉల్లి ధరలు పెరిగినా ఈ ప్రభుత్వానికి పట్టదు. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు.. వాటి గురించి పట్టించుకోరు. ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు అని చిదంబరం పేర్కొన్నారు. 106 రోజుల అనంతరం నిన్న రాత్రి 8 గంటలకు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నానని చిదంబరం స్పష్టం చేశారు.

సీఎం కేసీఆర్ నేతృత్వంలో ..

# అద్భుతమైన ప్రగతి



**- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అగ్రభాగంలో ఉన్నాం**
**- పెట్టుబడులను ఆకర్షించేందుకు కేటీఆర్ కృషి మంచి ఫలితాలిస్తుంది**
**- కంపెనీకి సీఎఫ్‌వోలు గుండెలాంటివారు**
**- ప్రభుత్వంలో నా బాధ్యత కూడా సీఎఫ్‌వో లాంటిదే**
**- సీఎఫ్‌వో-2019 సదస్సులో ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు**

హైదరాబాద్, డిసెంబర్5(ఆర్ఎన్ఎ) : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం సీఐఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరుగుతున్న సీఎఫ్‌వో-2019 సదస్సుకు హరీష్‌రావు హాజరై మాట్లాడారు. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు.

ప్రస్తుతానికి దేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా కోలుకోలేదని అభిప్రాయ పడ్డారు. కంపెనీకి సీఎఫ్‌వో లు గుండెలాంటివారని, ప్రభుత్వంలో ప్రస్తుతం నా పాత్రకూడా సీఎఫ్‌వో (ఛీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్) లాంటిదేనని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా కేవలం నిధులు సేకరించి ఖర్చు చేయడమే కాదుని, నీటి పారుదల మంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేశానని, ఇప్పుడు ఆర్థిక మంత్రిగా నా పాత్ర అందుకు విభిన్నంగా మారిందని అన్నారు.

ఆర్టీసీ కార్మికులకు సీఎం కేసీఆర్ హామీలు ఇచ్చినప్పుడు నా గుండె వేగంగా కొట్టుకొందని, ఖర్చులు పెరుగుతుంటే ఆర్థికంగా ఎక్కడ ఇబ్బంది పడతామమోననే ఆందోళనకూడా నాలో వ్యక్తమైందని అన్నారు. కానీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తున్నామని హరీష్‌రావు తెలిపారు. ఈజ్ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన ఉందని హరీశ్‌రావు అన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు కేటీఆర్ కృషి చేసి మంచి ఫలితాలు సాధిస్తున్నారని హరీశ్‌రావు చెప్పారు. పరిశ్రమలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు తొలిసారి మేళాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఆర్థికరంగం మెరుగుపడేందుకు సీఎఫ్‌వోలు, పారిశ్రామికవేత్తలు సూచనలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఆసరా పింఛన్లు అందిస్తున్నామని, వృద్ధులు మరణించేటప్పటికీ వారి బ్యాంకు ఖాతాలోకి పింఛను మొత్తం వెళ్తోందని హరీశ్‌రావు గుర్తుచేశారు. రాబోయే కాలంలో అభివృద్ధి వనరులను మెరుగుపర్చుకొని ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కేసీఆర్ నేతృత్వంలో ముందుకెళ్తున్నామని అన్నారు.

# కారులో మంటలు...మహిళ సజీవ దహనం

బెంగళూరు,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): కర్ణాటకలోని బీదర్ జిల్లాలో ఘోరం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో.. మహిళ సజీవదహనమైంది. మనేక్కెల్లి నిర్నా క్రాస్‌రోడ్డు వద్ద కారులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. అగ్నిప్రమాదం నుంచి భర్త, ఇద్దరు పిల్లలు బయటపడగా.. భార్య మృతి చెందింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతురాలిని మచిలీపట్నానికి చెందిన కల్యాణిగా పోలీసులు గుర్తించారు. వ్యాపార నిమిత్తం కల్యాణి కుటుంబం నాసిక్‌లో స్థిరపడింది. ఈ ప్రమాదం నాసిక్ నుంచి మచిలీపట్నానికి వెళ్తుండగా చోటు చేసుకుంది.

# గర్భవతి అయిన టీచర్‌పై ప్రిన్సిపాల్ దాడి

**వైరల్‌గా మారిన ఘటన..పోలీసుల దర్యాప్తు**

చండీఘడ్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): పంజాబ్‌లోని లూధియానా ప్రాంతంలో గర్భవతిగా ఉన్న టీచర్ తనకు సెలవులు కావాలని అడిగితే ఆమెపై ప్రధానోపాధ్యాయురాలు దాడి చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అలమ్‌గిర్ ప్రాంతంతో ఓ స్కూల్ ప్రిన్సిపాల్‌గా ఓ మహిళ పని చేస్తోంది. గర్భంతో ఉన్న టీచర్ తనకు సెలవులు కావాలని అడిగింది. వెంటనే ఆ టీచర్‌పై ప్రిన్సిపాల్ దాడి చేయడమేకాకుండా కొందరు మహిళల చేత దాడి చేయించింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ అధికారి మంజీత్ కౌర్ తెలిపాడు. సదరు టీచర్ ఏడుస్తూ ఉండగా కొందరు మహిళలు లాక్కుంటూ వెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి.

# మళ్లీపెరిగిన బంగారం ధరలు

**39వేల మార్క్‌ను దాటిన రేట్లు**

న్యూఢిల్లీ,డిసెంబర్5 (ఆర్ ఎన్ఎ):డిమాండ్ లేమితో ఇటీవల కాస్త దిగొచ్చిన బంగారం ధర.. మళ్లీ పెరిగింది. బుధవారం రూ. 332 పెరగడంతో మరోసారి పసిడి రూ. 39వేల మార్క్ దాటింది. దేశ రాజధానిలో నేడు 10 గ్రాముల పసిడి ధర రూ. 39,299 పలికింది. అటు వెండి కూడా బంగారం దారిలోనే పయనించింది. బుధవారం ఒక్కరోజే రూ. 676 పెరగడంతో బులియన్ మార్కెట్లో కేజీ వెండి ధర రూ. 46,672కు చేరింది.అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య యుద్ధ ఆందోళనలు, ఆర్థిక మందగమనం నేపథ్యంలో పసిడిలో పెట్టుబడులు పెట్టడమే శ్రేయస్కరమని మదుపర్లు భావిస్తున్నారు. దీనికితోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా క్షీణించడంతో దేశీయ మార్కెట్లో ఈ లోహాల ధరలు పెరుగుతున్నట్లు బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 1,483 డాలర్లు, ఔన్సు వెండి ధర 17.27 డాలర్లుగా ఉంది.

# ప్రియురాలితో గొడవ పడ్డ డాక్టర్

**గన్‌తో కాల్చి ఆత్మహత్య**

న్యూఢిల్లీ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): ఓ వైద్యుడు తన ప్రియురాలిని కాల్చి చంపి అనంతరం గన్ తో పేల్చుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రకాశ్ కుక్రేజా (62) అనే వైద్యుడు నిర్వాణా ప్రైవేటు ఆస్పత్రిని స్థాపించి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నాడు. ఈవైద్యుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ ఇద్దరు పిల్లలు వైద్య వృత్తిలో వేర్వేరు ప్రదేశాల్లో ఉన్నారు. గత పది సంవత్సరాల నుంచి సుతాపా ముఖర్జీతో వైద్యుడు వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. సుతాపా భర్త, కుమారుడు దుబాయ్‌లో పని చేస్తున్నారు. భార్యను వదిలి పెట్టి తనను పెళ్లి చేసుకోవాలని ప్రకాశ్‌ను సుతాపా పలుమార్లు ఒత్తిడి చేసింది. ఓ వివాహ వేడుకకు హాజరైన ఈ ఇద్దరు రోహిణి సెక్టార్ ప్రాంతానికి కారులో చేరుకున్నారు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిన వెంటనే ప్రియురాలిని గన్‌తో కాల్చి అనంతరం తనకు తాను గన్‌తో పేల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కారులో రెండు మృతదేహాలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకొని శవ పరీక్ష నిమిత్తం బాబా సాహెబ్ అంబేద్కర్ ఆస్పత్రికి తరలించామని డిసిపి ఎస్‌డి మిశ్రా తెలిపాడు.

# శబరిమలలో సెల్‌ఫోన్లపై ఆంక్షలు

తిరువనంతపురం,డిసెంబర్5 (ఆర్ ఎన్ఎ): శబరిమల ఆలయ గర్భగుడి సమీపంలో మొబైల్ ఫోన్ల వాడకంపై నిషేధం విధించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లున్న అంతరాలయం చిత్రాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా హల్‌చల్ చేశాయి. దీంతో దేవస్థానం బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. పవిత్ర మెట్లవైపునకు దారితీసే మార్గం వద్ద ప్రతి ఒక్కరు మొబైల్‌ఫోన్‌లను స్విచాఫ్ చేసేయాలి. మరోవైపు ఈ సీజన్‌లో శబరిమలలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కేరళ సర్కారు సంకల్పించింది. అలాగే మహిళలు రాకుండా పోలీసులు కట్టడి చేశారు.

# బెంగాల్ అసెంబ్లీ వద్ద హైడ్రామా

**- అసెంబ్లీని సందర్శించేందుకు వెళ్లిన గవర్నర్ ధన్కర్**
**- వీఐపీ గేటుకు తాళాలు వేసిన సిబ్బంది**
**- అసెంబ్లీ గేటు వద్దే నిరసన వ్యక్తం చేసిన గవర్నర్**

ముంబయి, డిసెంబర్5(ఆర్ఎన్ఎ) : గత కొద్దికాలంగా పశ్చిమ్ బెంగాల్‌లో గవర్నర్ జగదీప్ ధన్కర్, అధికార తృణమూల్ కాంగ్రెస్ మధ్య అంతర్యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ మధ్య అది తారాస్థాయికి చేరుకుంది. గవర్నర్ 'సమాంతర పాలన' చేస్తున్నారని టీఎంసీ నేతలు ఆరోపణలు గుప్పించగా, దీనిపై స్పందించిన జగదీప్ ధన్కర్.. రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా వెళ్లే స్వేచ్ఛ ఉందని, నాకు ఎవరి అనుమతి అవసరం లేదంటూ కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మరోసారి గవర్నర్-సీఎం మమతా బెనర్జీ మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి అసెంబ్లీ వేదికయ్యింది. ముఖ్యమైన బిల్లులను గవర్నర్ అడ్డుకున్నారని ఆరోపిస్తూ దీనికి నిరసనగా రెండు రోజుల పాటు అసెంబ్లీని వాయిదావేస్తున్నట్టు సీఎం మమత మంగళవారం ప్రకటించారు. ఈ నేథ్యంలో అసెంబ్లీని సందర్శించడానికి వచ్చిన గవర్నర్ జగదీప్‌ను లోనికి ప్రవేశించకుండా వీఐపీ గేటుకు తాళాలు వేశారు. దీంతో గవర్నర్ అసెంబ్లీ గేటు వద్ద నిరసనకు దిగారు. తాను వస్తున్న సమయంలో గవర్నర్, ఇతర వీవీఐపీలకు ఉద్దేశించిన గేటు మూసివేశారని, మరోగేటు ద్వారా లోపలికి వెళ్లాల్సి వచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సెక్రెటేరియట్ ఏడాదంతా పనిచేస్తుందని, సమావేశాలు జరగడం లేదంటే సెక్రెటేరియట్ మూసివేశారని అర్థంకాదని గవర్నర్ వ్యాఖ్యానించారు. చారిత్రక కట్టడాన్ని సందర్శించి లైబ్రరీని పరిశీలించడానికే తాను ఇక్కడకు వచ్చానని సమావేశాలు జరగని సమయంలోనూ సెక్రెటేరియట్ అంతా యథావిధిగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. కాగా గవర్నర్ జగదీప్ అసెంబ్లీకి వచ్చిన సమయంలో ఒకటో నెంబర్ గేట్ మూసివేయడంతో గేట్ నెంబర్ 2 నుంచి ఆయన లోపలికి వెళ్లారు. జులై 30న పశ్చిమ్ బెంగాల్ గవర్నర్‌గా జగదీప్ ధన్కర్ బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి మమతకు, గవర్నర్‌కు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది.అసెంబ్లీ ఆమోదించిన కీలక బిల్లులను గవర్నర్ అడ్డుకుంటున్నారని మమత ఆరోపిస్తుంటే.. జగదీప్ ధన్కర్ సైతం ధీటుగా సమాధానం ఇచ్చారు. తాను రబ్బరు స్టాప్ లేదా పోస్టాఫీస్ కాదంటూ కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగ నిబంధనలను పాటిస్తున్నాని, గుడ్డిగా ఆమోదించబోనని అన్నారు. బెంగాల్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఆరు బిల్లులు ప్రస్తుతం గవర్నర్ వద్ద పెడింగ్‌లో ఉన్నాయి.

# పాక్ జలాల్లోకి భారత మత్స్యకారులు

ఇస్లామాబాద్,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): పాకిస్తాన్ సముద్ర తీర భద్రతా దళాలు 18 మంది భారత మత్స్యకారులను అరెస్టు చేశాయి. మూడు పడవలను స్వాధీనం చేసుకున్నాయి. చేపలు పట్టడానికి వెళ్లిన వారు పాకిస్తాన్ పరిధిలోని సముద్ర జలాల్లోకి ప్రవేశించడంతో వారిని అరెస్టు చేశారని పాక్ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. వీరు పొరపాటునజలాలల్‌ఓకి వెళ్లారని సమాచారం.

**IN THE COURT OF THE HONORABLE MVACT-I ST ADDL CHIEF JUDGE.AT : SECUNDERABAD.**

O.P.NO 388 of 2019.
Between;
G.Yadamma & Others.
..Petitioners.
AND
K.Raghvendra & Others.
...Respondents.
TO. R2.
1. R.Ram Chander,
S/O:R.Nellurappa,
R/o:H.NO- 8-3-162-A-34,
Sanjay Nagar,
Yousufguda, Hyderabad,
Telangana.

Please take notice that the above petitioner have filed the above O.P. for compensation for the injuries sustained by him in R.T.A. against you and other Respondents. The above case is posted on **20-12-19,** for your appearance at about 10-30 A.M before the above said court. Hence you are here by called upon to appear before the above said court on the above said time personally or through your counsel. If you are failed to appear the matter will be decided in your absence.

( By the order of the court )
Sri. K.Chandrashekar,
Advocate
Secunderabad.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com